ONE PERSON CAN MAKE DIFFERENCE
B.K. YADAV FOUNDATION

# వార్త మిర్రర్

తెలుగు దినపత్రిక

గురువారం, జూన్ 20, 2024

సంపుటి : 10 | సంచిక :14 | రంగారెడ్డి | ఎడిటర్ బి. శ్రీధర్ యాదవ్ | పేజీలు 8 | వెల 4/-



## కేంద్ర మంత్రి పదవి కార్యకర్తల భిక్షే

**లాఠీదెబ్బలు, కేసులు, జైళ్లతోనే నాకీ గుర్తింపు**

**కార్పొరేటర్ నుంచి కేంద్ర మంత్రి దాకా**

**ఎదగడం బీజేపీలోనే సాధ్యం: బండి సంజయ్**

కరీంనగర్: కరీంనగర్ ప్రజలు, కార్యకర్తలు పెట్టిన భిక్షతోనే తనకు కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి పదవి దక్కిందని బండి సంజయ్ అన్నారు. "కార్యకర్తలారా..ఆనాడు నాతో కలిసి మీరు కేసీఆర్ మూర?పు పాలనపై పోరాడితే లాఠీదెబ్బలు తిన్నరు.. కేసులు ఎదుర్కొన్నారు..జైళ్లకు వెళ్లారు..రక్తం చిందించారు... ప్రజాసంగ్రామయాత్రలో నాతో కలిసి అడుగులో అడుగు వేసుకుంటూ కష్టాలు లెక్క చేయకుండా 155 రోజులు 1600 కిలోమీటర్లకుపైగా నడిచారు. పార్టీ బలోపేతానికి ఎంతో కష్టపడ్డారు..అందుకే ఈరోజు నాకీ పదవి వచ్చింది..ఈ పదవి మీరు పెట్టిన భిక్షే.. ప్రజలు, కార్యకర్తలకే ఈ పదవిని అంకితమిస్తున్నా"అని సంజయ్ పేర్కొన్నారు. కేంద్రమంత్రి అయ్యాక బుధవారం తొలిసారి కరీంనగర్‌కు వచ్చిన బండి సంజయ్‌కు అడుగడుగునా

(మిగతా 2వ పేజీలో)




## రుణమాఫీకి పీఎం కిసాన్ రూల్స్!



**రేపు రాష్ట్ర మంత్రివర్గ సమావేశం.. మాఫీ విధివిధానాలపై చర్చ.. ఖరారు**

హైదరాబాద్: ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అధ్యక్షతన శుక్రవారం సాయంత్రం 4 గంటలకు సచివాలయంలో రాష్ట్రమంత్రివర్గం సమావేశమై వ్యవసాయ రుణమాఫీకి సంబంధించిన విధివిధానాలు, మార్గదర్శకాలపై చర్చించి ఖరారు చేయనుంది. రుణమాఫీకి అర్హులను గుర్తించడానికి ప్రధానమంత్రి కిసాన్ సమ్మాన్ నిధి (పీఎం కిసాన్) పథకం విధివిధానాలనే వర్తింపజేయాలా? లేక ఇతర పద్ధతులను అనుసరించాలా? అనే అంశంపై రాష్ట్రమంత్రివర్గం చర్చించి నిర్ణయం తీసుకోనుంది. పీఎం కిసాన్ పథకం కింద కేంద్రప్రభుత్వం దేశంలో అర్హులైన రైతులందరికీ ఏటా రూ.6 వేలు ఆర్థికసాయం అందిస్తోంది. మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీ లు, మేయర్లు, జెడ్పీ ఛైర్మన్లు, రాజ్యాంగబద్ధమైన పదవుల్లో

(మిగతా 2వ పేజీలో)



## త్వరలో కొత్త విద్యుత్ పాలసీ!

**త్వరలో తీసుకొస్తాం.. రాష్ట్రంలో మిగులు విద్యుత్తు ఉంది..**

**పెద్ద ఎత్తున పరిశ్రమలు వచ్చినా సరఫరాకు ఇబ్బంది లేదు**

**బ్యాంకర్లకు మానవీయ దృక్పథం లేకపోతే చాలా నష్టం**

**రాష్ట్ర స్థాయి బ్యాంకర్ల కమిటీ భేటీలో డిప్యూటీ సీఎం భట్టి**

హైదరాబాద్, జూన్ 19 : రాష్ట్ర ప్రభుత్వం త్వరలోనే కొత్త విద్యుత్తు విధానాన్ని తీసుకురాబోతోందని ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క తెలిపారు. రాష్ట్రంలో మిగులు విద్యుత్తు ఉన్నదని, రెప్పపాటు కూడా కరెంటు కోతలు లేవని.. పెద్దఎత్తున పరిశ్రమలు వచ్చినా విద్యుత్ సరఫరాకు ఇబ్బంది ఉండబోదని ఆయన పేర్కొన్నారు. వ్యవసాయ, పారిశ్రామికరంగాల అభివృద్ధిలో తెలంగాణ ప్రపంచ దేశాలతో పోటీపడుతోందని.. యావత్ ప్రపంచానికీ రాష్ట్రం పెట్టుబడుల స్వర్గధామంగా మారిందని వ్యాఖ్యానించారు. హైదరాబాద్‌లో బుధవారం నిర్వహించిన రాష్ట్ర స్థాయి బ్యాంకర్ల కమిటీ, వార్షిక రుణ ప్రణాళిక ఆవిష్కరణ సమావేశంలో భట్టి ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు.

## వరుస ఘటనలు.. రాష్ట్రంలో లా అండ్ ఆర్డర్ గతి తప్పింది: హరీశ్‌రావు





## డిసెంబర్‌లోపు ఆర్ఆర్ఆర్‌పనులు షురూ

మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి వెల్లడి

అక్టోబర్‌లో శంకుస్థాపన చేసే యోచన

వీలైతే ప్రధాని చేతుల మీదుగా కార్యక్రమం

ఢిల్లీలో 24 అంతస్తులతో తెలంగాణ భవన్

రోడ్లు, భవనాల శాఖ అధికారులతో సుదీర్ఘ సమీక్ష

## స్కీముల అమల్లో రాజకీయ జోక్యమొద్దు: పవన్

**క్యాంపు ఆఫీసులో బాధ్యతల స్వీకారం.. 2028లోగా ప్రతి ఇంటికీ కొళాయి నీరు**

**ఉపాధి కూలీల వేతనాలు వెంటనే వచ్చేలా కేంద్రం దృష్టికి తీసుకెళ్తాం**

**రాష్ట్రవ్యాప్తంగా పచ్చదనం పెంచాలి.. విద్యార్థిలా అన్నీ నేర్చుకుంటాను**

**అధికారులు బోధించాలి: ఉప ముఖ్యమంత్రి**

**శాఖలపై సమీక్ష.. ఉద్యాన పంటల అభివృద్ధిపై మొదటి సంతకం**



అమరావతి, జూన్ 19 : రాష్ట్రంలోని పేద ప్రజల కోసం అందరి సహకారంతో త్రికరణ శుద్ధితో పనిచేసి పథకాల ఫలాలు అందిస్తామని ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ అన్నారు. బుధవారం విజయవాడలోని తన క్యాంపు కార్యాలయంలో , పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, అటవీ పర్యావరణ శాఖల మంత్రిగా బాధ్యతలు చేపట్టిన అనంతరం ఆయా శాఖల అధికారులతో ఆయన సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఇరు రాష్ట్రాల్లో గ్రామీణ ప్రాంతాలను సందర్శించానని, ముఖ్యంగా

(మిగతా 2వ పేజీలో)

# అల్మాస్గూడలో ఘనంగా రాహుల్ జన్మదిన వేడుకలు

## పారిశుధ్య కార్మికులకు పండ్లు పంపిణీ చేసిన నవారు మల్లారెడ్డి





బాలాపూర్, వార్త మిర్రర్ : భావి భారత ప్రధాని రాహుల్ గాంధీ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని అల్మాస్గూడలో పారిశుధ్య కార్మికులకు బడంగ్ పేట మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నవారు మల్లారెడ్డి పండ్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా నవారు మల్లారెడ్డి మాట్లాడుతూ దేశ ఐక్యత సమగ్రత కోసం గాంధీ కుటుంబం ఎన్నో త్యాగాలను చేసిందని, ఆ కుటుంబానికి చెందిన రాహుల్ గాంధీ దేశానికి ప్రధానమంత్రి కావలసిన అవసరం ఎంతో ఉందన్నారు. భారత్ జోడో యాత్ర పేరిట కన్యాకుమారి నుంచి కాశ్మీర్ వరకు పాదయాత్ర నిర్వహించిన ఏకైక నాయకుడు రాహుల్ గాంధీ అని కొనియాడారు. ఈ పాదయాత్ర ద్వారా ప్రజల సమస్యలను అర్థం చేసుకొని వాటి పరిష్కారానికి కృషి చేయాలని రాహుల్ గాంధీ భావించారన్నారు. రాహుల్ గాంధీ కృషి వల్ల ఇటీవల జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో ఇండియా కూటమి పార్లమెంట్లో మంచి సంఖ్యలో ఎంపీలను గెలుచుకోగలిగిందన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు స్థానిక కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# ఆర్గానిక్ వ్యవసాయంతో అద్భుతాలు

## వార్తమిర్రర్ ప్రతినిధి బృందానికి వెల్లడిస్తున్న సంస్థాన్ నారాయణపూర్ మాజీ సర్పంచ్ సికిలమెట్ల శ్రీహరి





యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి : సంస్థాన్ నారాయణపురం మాజీ సర్పంచ్ సికీల మెట్ల శ్రీహరి తన వ్యవసాయ క్షేత్రంలో వార్త మిర్రర్ ప్రతినిధి బృందం, యాదాద్రి జిల్లా స్టాఫ్ రిపోర్టర్ గణేష్ సాగర్, నల్గొండ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ భాస్కర్ కు ఆర్గానిక్ వ్యవసాయం పై వాడాల్సిన పద్ధతులను, ఆర్గానిక్ వ్యవసాయం వల్ల వచ్చే లాభాలను, ఆరోగ్యకరమైన ఆహారాన్ని అందించవచ్చని తెలిపారు.

వరి, కూరగాయల, పంటలను ఆర్గానిక్ పద్ధతిలోని వ్యవసాయం చేయాలని అన్నారు, మీ వార్త మిర్రర్ పత్రిక ద్వారా ఆర్గానిక్ వ్యవసాయా పద్ధతులను, ఆ వ్యవసాయం వల్ల కలిగే లాభాలను, ఆరోగ్యకరమైన ఆహారాన్ని అందించవచ్చని ,ప్రత్యేక కథనాలు రాస్తూ రైతులకు తెలియపరచాలని తెలిపారు, నారాయణపురం మాజీ సర్పంచ్ సికీలమెట్ల శ్రీహరి



# 60 బొగ్గు బ్లాకుల వేలం రేపే

**జాబితాలో తెలంగాణలోని శ్రావణపల్లి కూడా..**

**హైదరాబాద్‌లో నిర్వహణ.. ప్రారంభించనున్న కిషన్‌రెడ్డి**

**60 బొగ్గు బ్లాకుల వేలం 21న.. హైదరాబాద్‌లో వేలం నిర్వహణ**

**ప్రారంభించనున్న కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి**

పదో విడత బొగ్గు గనుల వేలం ఈ నెల 21న హైదరాబాద్‌లో జరుగనుంది. దేశవ్యాప్తంగా వివిధ రాష్ట్రాల్లోని 60 బొగ్గు బ్లాకులను వేలం వేయనున్నారు. కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి జి.కిషన్‌రెడ్డి ఈ వేలాన్ని ప్రారంభించనున్నారు. కార్యక్రమంలో బొగ్గు, గనుల శాఖ సహాయమంత్రి సతీష్ చంద్ర దూబే, తెలంగాణ ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, బొగ్గు మంత్రిత్వ శాఖ కార్యదర్శి అమృత్ లాల్ మీనా తదితరులు పాల్గొననున్నారు. మొత్తం 60 బొగ్గు బ్లాకుల్లో అత్యధికంగా ఒడిశాకు చెందిన 16 బ్లాకులు, ఛత్తీసగఢ్‌కు చెందిన 15, జార?ండ్‌కు చెందిన 6, బిహార్, పశ్చిమ బెంగాల్‌లకు చెందిన చెరో 3 బ్లాకులను వేలం వేయనుండగా... తెలంగాణలోని ఒక బ్లాకు (శ్రావణపల్లి) కూడా వేలం జాబితాలో ఉంది. ఈ బ్లాకులో 11.99 కోట్ల టన్నుల బొగ్గు నిల్వలు ఉన్నట్లు గతంలో సింగరేణి నిర్వహించిన అన్వేషణలో తేలింది. అయితే, ఈ బ్లాకును దక్కించుకోవడానికి సింగరేణి కూడా తొలిసారి వేలంలో పాల్గొననుంది.





# సరూర్ నగర్ లో ఘనంగా రాహుల్ జన్మదిన వేడుకలు

భావి భారత ప్రధాని, భారత్ జూడో యాత్ర ద్వారా పాదయాత్ర చేసి కోట్లాదిమంది ప్రజల మన్న లను పొందిన రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు సరూర్ నగర్ పట్టణంలో ఘనంగా నిర్వహించారు. ఎన్ ఎస్ యు ఐ నాయకులు చింత గింజ రంజిత్ ఆధ్వర్యంలో జరిగిన ఈ వేడుకలకు నగర కార్పొరేషన్ మేయర్ చిగురింత పారిజాత నరసింహారెడ్డి.. హైదరాబాద్ మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ బోయిని మహేందర్ యాదవ్ సరూర్ నగర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బోయిని శంకర్ యాదవ్ రాష్ట్ర యువజన కాంగ్రెస్ నాయకుడు నల్లేంకి ధనరాజ్ గౌడ్, మహేశ్వరం నియోజకవర్గ సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు బేర బాలన్న (బాలకిషన్ ), సరూర్ నగర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కరీం, కడారి యాదయ్య యాదవ్.. తాంద్ర భాస్కర్. రమేష్ రజక ప్రమోద్ గౌడ్ సరూర్ నగర్ డివిజన్ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు అరుణ.. కర్నాటి శ్రీనివాసులు నేత.. భాగ్మార్ సత్యనారాయణ గౌడ్ నరేందర్ ముదిరాజ్.. సిలివేరు వెంకటగౌడ్.. హు డా కాంప్లెక్స్ హరికృష్ణ. డాక్టర్స్ కాలనీ స్వరూప్.... బడంగ్ పేట కార్పోరేటర్లు శ్రీనివాస్ రెడ్డి సుదర్శన్ రెడ్డి.. రాఘవేందర్ రెడ్డి లతోపాటు 200 మంది కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.. రాహుల్ గాంధీ జన్మదిన సందర్భంగా మెగా హెల్త్ క్యాంపు.. రక్తదాన శిబిరం లో 150 మంది స్వచ్ఛందంగా రక్తదానం చేశారు

# రుణమాఫీకి పీఎం కిసాన్ రూల్స్!

ఉన్నవారు, కేంద్ర, రాష్ట్ర ఉద్యోగులు, అధిక ఆదాయం ఉండి ఐటీ పన్ను చెల్లించేవారిని ఈ పథకం నుంచి మినహాయించింది. ఉన్నత ఆదా యం పొందే సంతానం ఉన్నా ఈ పథకం కింద అనర్హులే. రాష్ట్రంలో రుణమాఫీ అమలుకు సైతం ఇలాంటి మార్గదర్శకాలనే అమలు చేయాలనే భావనలో ప్రభుత్వం ఉంది. ప్రభుత్వ సహాయం పొందడానికి అర్హులైన రైతులెవరూ నష్టపోకుండా మార్గదర్శకాలను మంత్రివర్గం ఖరారు చేస్తుందని ప్రభుత్వ వర్గాలు తెలిపాయి. ఆగస్టు 15 లోగా రుణమాఫీ అమలు చేస్తామని ఇప్పటికే సీఎం హామీ ఇచ్చారు. రుణమాఫీకి అర్హులైన రైతులు ఎవరు ? ప్రభుత్వ సహాయం అవసరమున్న రైతులను ఏ ప్రాతిపదికన గుర్తించి రుణమాఫీ వర్తింపజేయాలి ? ఇతర రాష్ట్రాల్లో రుణమాఫీకి అమలు చేసిన మార్గదర్శకాలు ఏమిటి? వంటి అంశాలపై మంత్రివర్గం చర్చించనుంది. రుణమాఫీకి కటాఫ్ తేదీతోపాటు ఈ పథకం అమలుకు అవసరమైన నిధుల సమీకరణపై చర్చించి కీలక నిర్ణయాలు తీసుకోనుంది. మంత్రివర్గ సమావేశంలో ప్రధానంగా రుణమాఫీపైనే చర్చ జరుగుతుందని, ఎజెండాలో ఇతర అంశాలు లేవని ప్రభుత్వవర్గాలు తెలిపాయి.

# స్కీముల అమల్లో రాజకీయ జోక్యమొద్దు: పవన్

ఏజెన్సీ ప్రాంతాల్లో కూడా విస్తృతంగా పర్యటించానని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లోని సమస్యలు కొన్ని తనకు తెలుసని, ఇంకా విస్తృతంగా తెలుసుకుని వారికి ఉపయోగపడేలా ప్రణాళికలు రూపొందిస్తామన్నారు. అరకు లాంటి గిరిజన ప్రాంతాల్లోని మహిళలు తాగునీటి కోసం ఎన్ని ఇబ్బందులు పడుతున్నారో స్వయంగా చూశానని చెప్పారు. గ్రామీణ ప్రజలకు ఉపయోగపడే పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ పథకాల్లో రాజకీయ జోక్యం తగ్గించాలని.. తమ సొంత పార్టీ నేతలైనా కలుగజేసుకోకుండా జాగ్రత్తలు తీసుకుంటామని తెలిపారు. జల్‌జీవన్ మిషన్ ద్వారా 2028 లోపు ప్రతి ఇంటికీ కొళాయి నీరు ఇచ్చే విధంగా లక్ష్యాలు నిర్దేశించుకోవాలని అధికారులకు సూచించారు. ముఖ్యంగా గిరిజన ప్రాంతాల్లో తాగునీటిని అందించేందుకు ప్రత్యేక ప్రణాళికలు రూపొందించాలన్నారు. అన్ని పంచాయతీలకు రోడ్డు కనెక్టివిటీ ఉండాలని, ఆ మేరకు పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ శాఖ ప్రణాళికలతో ముందుకు రావాలని ఆదేశించారు. ప్రభుత్వ శాఖలకు సంబంధించిన పరిజ్ఞానం తనకు అంతగా లేదని, ఒక విద్యార్థిగా అన్నీ విషయాలు నేర్చుకుంటానని.. అధికారులు తనకు బోధించాలని కోరారు. ఇన్‌చార్జి ముఖ్య కార్యదర్శి శశిభూషణ్ కుమార్, కమిషనర్ కన్నబాబు తమ శాఖకు సంబంధించి పలు విషయాలు వివరించారు. రాష్ట్రంలో ఎన్ని పంచాయతీలు, ఎన్ని మండలాలు, ఎన్ని జిల్లా పరిషత్‌లు, ఎన్నికలు జరిగిన స్థానిక సంస్థలు, జరగకుండా పెండింగ్‌లో ఉన్నవి.. స్థానిక సంస్థలకు అందుతున్న కేంద్ర నిధులు, పంచాయతీరాజ్‌శాఖలో డీఎల్‌డీవో, డీపీవో విభాగాలు, అవి పనిచేస్తున్న తీరు, ఆయా విభాగాల్లో ఉన్న సిబ్బంది తదితర విషయాల గురించి పవన్ అడిగి తెలుసుకున్నారు. గ్రామ పంచాయతీలు, గ్రామ సచివాలయాల మధ్య ఉన్న వ్యత్యాసం గురించి అడుగగా.. కమిషనర్ కన్నబాబు, అదనపు కమిషనర్ సుధాకర్‌రావు వేర్వేరు జవాబులిచ్చారు. గ్రామ సచివాలయాలు ఏర్పాటు చేసినప్పుడు తెచ్చిన జీవో 110 ప్రకారం గ్రామ పంచాయతీలు, సచివాలయాలు వేరు కాదన్నారని.. ఆ తర్వాత వేర్వేరు అంటూ విడదీశారని సుధాకర్‌రావు వివరిస్తుండగా కన్నబాబు వారించారు. ఆ జీవో తానే ఇచ్చానని, సచివాలయాలు సంక్షేమ కార్యక్రమాల కోసమని, గ్రామ పంచాయతీలు వేరని తెలిపారు. ఏ రాష్ట్రంలో పంచాయతీరాజ్ వ్యవస్థ బాగుందని పవన్ అడుగగా.. కేరళలో వ్యవస్థ ఆదర్శంగా ఉందని చెప్పారు. రాష్ట్రంలో మైనర్ మినరల్స్ ద్వారా గ్రామ పంచాయతీలకు రావల్సిన రూ.7-8 వేల కోట్ల సీనరేజ్ చార్జీలు వచ్చాయా అని ఉపముఖ్యమంత్రి అడిగారు. ఆ వివరాలు అందించాలని సుధాకర్‌రావుకు సూచించారు. తాను గ్రామాల్లో తిరుగుతానని, ఘన వ్యర్థ నిర్వహణ షెడ్‌లకు సంబంధించి బాగా అమల్లో ఉన్న గ్రామం, బాగా లేని గ్రామాలను గుర్తించి చెప్పాలన్నారు. పారిశుధ్యం గురించి పవన్ కల్యాణ్ లాంటి సెలబ్రిటీలు ఒక నినాదమిస్తే గ్రామీణ యువత పాటించే అవకాశముందని, బ్రాండ్ అంబాసిడర్‌లాగా ఉపముఖ్యమంత్రి సేవలు వినియోగించుకోవచ్చని శశిభూషణ్ తెలిపారు. రాష్ట్రంలో టీడీపీ హయాంలో 25.23 లక్షల ఎల్‌ఈడీ లైట్లు ఏర్పాటు చేశామని, గత ప్రభుత్వంలో కాంట్రాక్టులను రద్దు చేయడంతో చాలా చోట్ల నిర్వీర్యమయ్యాయని.. వాటిపై దృష్టి సారించాలని కన్నబాబు కోరారు. గ్రామ కంఠం అంటే ఏంటి.. స్వామిత్వ పథకం ద్వారా పేదలు, ప్రభుత్వ స్థలాలకు పట్టాలు ఏ విధంగా లభిస్తాయని పవన్ అడిగి తెలుసుకున్నారు.



# వరుస ఘటనలు.. రాష్ట్రంలో లా అండ్ ఆర్డర్ గతి తప్పింది: హరీశ్‌రావు

హైదరాబాద్, సాక్షి: రాష్ట్రంలో శాంతిభద్రతలు క్షీణించాయని.. అందుకు వరుసగా జరుగుతున్న ఘటనలే నిదర్శనమని మాజీ మంత్రి హరీష్‌రావు ఎక్స్ వేదికగా స్పందించారు. "రాష్ట్రంలో శాంతిభద్రతలు క్షీణించాయనేటందుకు వరుసగా జరుగుతున్న హత్యలు, అత్యాచారాలు, హింసాయుత ఘటనలే నిదర్శనం. గడిచిన వారం రోజుల్లో నారాయణపేట జిల్లా ఉట్కూరు మండలంలో అందరూ చూస్తుండగా సంజీవ్ అనే వ్యక్తిని కర్రలతో కొట్టి చంపారు. హైదరాబాద్ నడిబొడ్డున బాలాపూర్ లో అందరూ చూస్తుండగా సమీర్ అనే యువకుడిని దారుణంగా పొడిచి చంపారు. .. పెద్దపల్లి జిల్లాలో ఆరేళ్ల చిన్నారిపై జరిగిన అత్యాచారం, హత్య ఘటన మరచిపోక ముందే, మరో దారుణం చోటుచేసుకున్నది. రక్షించాల్సిన పోలీసే, తోటి మహిళా కానిస్టేబుల్ ను భక్షంచే దుర్ఘటన నిన్న భూపాలపల్లి జిల్లాలో జరగడం అత్యంత హేయమైన చర్య. దీన్ని తీవ్రంగా ఖండిస్తున్నాను. ప్రభుత్వం తక్షణం స్పందించి కారకుడైన ఎస్సై పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని బీఆర్ఎస్ పార్టీ పక్షాన డిమాండ్ చేస్తున్నాం. .. గత పదేళ్ళలో శాంతి భద్రతలకు చిరునామాగా మారిన తెలంగాణ రాష్ట్రంలో, కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన ఆరు నెలల్లో భద్రత ప్రశ్నార్థకమవటం బాధాకరం. ప్రభుత్వం ఇప్పటికైనా కళ్లు తెరిచి ఇకమీదట ఇలాంటి ఘటనలు జరగకుండా పటిష్టమైన చర్యలు తీసుకోవాలని, శాంతిభద్రతలు కాపాడాలని కోరుతున్నాం అని ఎక్స్ ఖాతాలో పోస్ట్ చేశారాయన.

### భట్టి కౌంటర్

హరీష్‌రావు చేసిన ట్వీట్‌పై డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క స్పందించారు. "గత పదేళ్ళ పాలనను హరీష్ రావు మర్చిపోయారా?. బీఆర్ఎస్ ప్రభుత్వం లో జరిగిన సంఘటనలు చూస్తే కడుపు తరుక్కుపోతుంది" అని అన్నారు. తెలంగాణలో శాంతి భద్రతల పరిరక్షణే తమ ప్రథమ ప్రాధాన్యమని పేర్కొన్న మంత్రి భట్టి.. అవాంఛనీయ సంఘటనలకు పాల్పడే వ్యక్తులను ఉక్కుపాదంతో అణిచివేస్తామని హెచ్చరించారు.

వార్త మిర్రర్

గురువారం, జూన్ 20, 2024



ములుగు జిల్లా వెంకటాపూర్ మండల కేంద్రం లో 49.53 లక్షల రూపాయల నాబార్డ్ నిధులతో నిర్మాణం చేస్తున్నా మిషన్ భగీరథ అంతర్గత త్రాగునీటి పైపు లైన్ నిర్మాణాన్ని రాష్ట్ర పంచాయతీ రాజ్ గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క, జిల్లా కలెక్టర్ దివాకర టి ఎస్ , అదనపు కలెక్టర్ స్థానిక సంస్థల పి.శ్రీజ లతో కలిసి ప్రారంభించారు.



# రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి జూన్ 19 రాయికల్ పట్టణంలోని గాంధీ చౌక్ వద్ద రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలను కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ఘనంగా నిర్వహించారు. కేక్ కట్ చేసి ఒకరికొకరు తినిపించుకున్నారు. అనంతరం రాయికల్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొండపల్లి రవీందర్ రావు మాట్లాడుతూ భారతదేశానికి మార్గదర్శనం చేయగలిన యువ తేజం రాహుల్ గాంధీ అని ఆయన దెబ్బకు బిజెపికి ఇతర పార్టీలతో జట్టు కట్ట వలసి దుస్థితి వచ్చిందని అన్నారు. గోపి రాజారెడ్డి మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల కోసం నిత్యం శ్రమించే ఏకైక జన నాయకులు రాహుల్ గాంధీ అని ఆయన సేవలను కొనియాడారు. కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు మ్యకల రమేష్ మాట్లాడుతూ ప్రతిపక్షాలకు ముచ్చెంటలు పట్టిస్తూ వారు సంస్థానం అని భ్రమించే యూపీలో సైతం బిజెపికి ఎదురిత తప్పలేదని దేశంలో సుస్థిరమైన ప్రజా పాలన అందించగల ఏకైక వ్యక్తి రాహుల్ గాంధీ అని మత చాందస వాదులు మతాల పేరు చెప్పి ఎంత గెలిచే ప్రయత్నం చేసిన బడుగు బలహీనవర్గాల సంక్షేమం పట్ల ఆలోచన గలిగిన రాహుల్ గాంధీ దేశంలోనే అత్యున్నతమైన నాయకుడిగా పేరుపొందిరని అన్నారు ఈ కార్యక్రమంలో కొయ్యాడి మహిపాల్, ఎద్దండి దివాకర్,పొన్నం శ్రీకాంత్ గౌడ్, ఏనుగంటి రవి, మండ రమేష్, బత్తిని చిన్న భూమయ్య, అత్తినేని గంగారెడ్డి,సంతోష్, జక్కుల చంద్ర శేఖర్,నరసింహ రెడ్డి,రాకేష్ నాయక్,తలారి రాజేష్,మున్ను,ఎండి షాకిర్ జక్కుల సాగర్, రాజేష్,నాగరాజ్,రాజీవ్ తదితరులు పాల్గొన్నారు



# మంగత్యానాయక్ తండా లో బడి బాట కార్యక్రమం

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి జూన్ 19రాయికల్ మండలం లోని –మంగత్యానాయక్ తండా గత కొన్ని సంవత్సరాలనుండి మూతబడిన మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలను గ్రామ పెద్దమనుషుల సమక్షంలో పునఃప్రారంభించడం జరిగింది. ఇందులో కొత్తగా పది మంది విద్యార్థులని చేర్పించడం జరిగింది. దీనికి గాను గ్రామ పెద్దలు కార్యక్రమలో పాల్గొని విజయవంతం చేయడం జరిగింది, ఈ కార్యక్రమం లో భాగంగా ఏ. ఏ. పి. సి చైర్మన్ అనుపురం సమతా మరియు ప్రధానోపాధ్యాలు సుధాకర్, గ్రామ సీక్రెటరీ రాఖేష్, మాజీ సర్పంచ్ బంగారి, ఎంపీటీసీ స్వప్న, కాంగ్రెస్ గ్రామ పార్టీ ప్రధాన కార్యదర్శి భూక్యా రవి నాయక్, అజ్మీరా భూమా నాయక్, గిరిజన శక్తి జిల్లా అధ్యక్షులు సంతోష్ నాయక్, బీజేపీ గ్రామ శాఖ అధ్యక్షులు భూక్యా రాజు, మంగీలాల్,మాలవత్ గంగాధర్ ఉపసర్పంచ్,గుగ్లావత్ తిరుపతి నాయక్, లేవుద్య కేవుళ్య, భూక్యా అర్జున్, పాల్తయ్య బలరాం నాయక్, వంశీ, చరణ్ కార్యక్రమం ని విజయవంతం చేసారు.



# రైతులకు ఎమ్మార్పీ ధరలకు మించి ఎరువులను అమ్మరాదు మండల వ్యవసాయ అధికారి ముక్తేశ్వర్

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి జూన్ 19 నిబంధనలు అతిక్రమించి ఎరువుల విక్రయాలు జరిపితే వారిపై చర్యలు తీసుకుంటామని రాయికల్ మండల వ్యవసాయ అధికారి హెచ్చరించారు. రాయికల్ మండల కేంద్రంలోని వివిధ దుకాణాలను తనిఖీలు చేసిన వ్యవసాయ అధికారి ముక్తేశ్వర్ అందులో భాగంగా విక్రయ కేంద్రాల యజమానులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఏవో ముక్తేశ్వర్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరు దుకాణాలలో స్టాక్ బోర్డు ఏర్పాటు చేసి ఎరువుల క్రయ విక్రయాల వివరాలు నమోదు చేయాలన్నారు. లైసెన్స్ కాఫీలని విక్రయ కేంద్రాలలో ప్రదర్శనగా గోడకు అమర్చాలని, విక్రయించే ఎరువులకు సంబంధించిన “ఓ “ఫామ్ లను తమ లైసెన్స్ లో నమోదు చేసుకోవాలని ఆమే సూచించారు. ధరల పట్టిక ప్రతి రైతుకి కనిపించే విధంగా అమర్చడంతో పాటుప్రతి రోజు ఎరువుల నిల్వలను ,రోజు వారి అమ్మకాలను రిజిస్టర్ లో నమోదు చేయాలన్నారు.ఎమ్మార్పీ ధరలకు మించి ఎరువులను అమ్మరాదని,రైతులకు కొనుగోలు రశీదు ఫామ్ ఎం రూపకంగా ఇవ్వాలని,ఎరువుల అమ్మకాలను ఈ పాస్ , బయో మెట్రిక్ పద్ధతిన విక్రయాలు జరపాలని ఏవో ముక్తేశ్వర్ దుకాణాధారులకు సూచించారు.

# సమాజం నుండి సికిల్ సెల్ వ్యాధిని నిర్మూలిద్దాం:: రాష్ట్ర పంచాయతీ రాజ్ గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా స్త్రీ, శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క.

## గిరిజన ప్రాంతాలలో అవగాహన శిబిరాలు ఏర్పాటు చేయండి.




ములుగు, జూన్ 19, వార్తా మిర్రర్,సమాజం నుండి సికిల్ సెల్ వ్యాధిని నిర్మూలిద్దాం అని రాష్ట్ర పంచాయతీ రాజ్ గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా %ద% స్త్రీ, శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క పేర్కొన్నారు.బుధవారం స్థానిక జిల్లా ఆస్పత్రిలో ప్రపంచ సికిల్ సెల్ దినోత్సవం ను పురస్కరించుకొని భారత ప్రభుత్వము మరియు రాష్ట్ర ప్రభుత్వము సంయుక్తంగా ఏర్పరచుకున్న లక్ష్యము 2024 సంవత్సరానికి సమాజం నుండి సికిల్ సెల్ వ్యాధిని నిర్మూలించాడానికి అవగాహన కార్యక్రమము, సికిల్ సెల్ వ్యాధి నిర్ధారణ పరీక్షల కార్యక్రమమునకు రాష్ట్ర పంచాయతీ రాజ్ గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా %ద% స్త్రీ, శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క, జిల్లా కలెక్టర్ దివాకర టి. ఎస్., అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు పి. శ్రీజ లతో కలిసి పాల్గొన్నారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, సికిల్ సెల్ వ్యాధి రాకుండా చూసుకోవాలని, రక్తమార్పిడి లాంటివి చాలా కష్టంగా ఉంటాయని, ఈ వ్యాధితో ఎవ్వరూ చనిపోకూడదని, వ్యాధి వచ్చిన వారికి, నిర్ధారణ జరిగిన వారికి,కౌన్సిలింగ్ ఏర్పాటు చేయాలని, గ్రామాలలో వైద్య సిబ్బంది డాక్టర్లు అవగాహన కార్యక్రమాలు, రోగనిర్ధారణ శిబిరాలు నిర్వహించాలని సూచించారు.రాబోవు వర్షాకాలం దృష్టిలో పెట్టుకొని ప్రతి ఒక వైద్యశాలలో వైద్యులు అలర్ట్ గా ఉండాలని, ఎవరిని కూడా ఇతర జిల్లా ఆసుపత్రి కి రెఫర్ చేయకూడదని, ప్రతి ఒక్కరికి వైద్యము అందించాలని, వైద్యశాలలో డాక్టర్స్ లేరు అను వార్తలు రాకూడదని తెలిపారు. వైద్యులు సమయపాలన పాటించాలని, నాణ్యమైన వైద్య సేవలు గిరిజన ప్రజలకు అందించాలని, అంకిత భావంతో సేవలు అందించినట్లయితే గిరిజనులు వైద్య సిబ్బందిని తమ గుండెల్లో పెట్టుకుంటారని మంత్రి పేర్కొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, యుక్త వయసు అమ్మాయిలలో ఎక్కువగా సికిల్ సెల్ వ్యాధి వస్తుందని, జిల్లాలో 2300 మందికి పరీక్షలు నిర్వహించగా 20 మందికి వచ్చిందని సికిల్ సెల్ వ్యాధి మీద అందరికీ అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేయాలని, వ్యాధి రాకుండా నియంత్రించాలని, ఒకరి నుండి ఇంకొకరికి వ్యాపించకుండా కట్టడి చేయాలని తెలిపారు. సికిల్ సెల్ జన్యు పరంగా వస్తుందని, దాన్ని రాకుండా చూసుకోవాలని, నిర్ధారణ పరీక్షలు చేసుకోవాలని, ప్రజలను కోరారు.డి ఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ అప్పయ్య మాట్లాడుతూ, సికిల్ సెల్ వ్యాధి వంశపారంపర్యంగా వస్తుందని, తల్లిదండ్రులలో ఇద్దరికీ సికిల్ సెల్ వ్యాధి ఉన్నట్లయితే పిల్లలకు వస్తుందని, ఒకవేళ తల్లిదండ్రులలో ఒకరికి సికిల్ సెల్ వ్యాధి ఉండి ఇంకొకరికి లేనట్లయితే 25% వ్యాధి వస్తుందని, లేదా రాకపోవచ్చు అని, సికిల్ సెల్ ఎర్ర రక్తకణము కొడవలి రూపంలో ఉండి,రక్తహీనతకు దారితీస్తుందని, సికిల్ సెల్ వ్యాధి లక్షణాలు, రక్తహీనత,కీళ్ల నొప్పులు, కీళ్ల వాపులు, తరచుగా జ్వరం వస్తుందని, చాతినొప్పి అరుదుగా ఉంటుందని, ఆయాసం వస్తుందని తెలిపారు. చికిత్సలో భాగంగా హైడ్రాక్స్ యూరియా,రక్తమార్పిడి, మూలగ మార్పిడి, పోలిక్ యాసిడ్ మాత్రలు ఉంటాయని తెలిపారు. సికిల్ సెల్ జబ్బు ఉన్నవారు పెళ్లి చేసుకోకూడదని ,ముందస్తుగా పరీక్షలు నిర్వహించుకోవాలని, దీనిపై అవగాహన కల్పించడం జరుగుతుందని తెలిపారు,ఏరియా ఆసుపత్రి పర్యవేక్షకులు డాక్టర్ జగదీష్ మాట్లాడుతూ,ఈ సికిల్ సెల్ వ్యాధి రాకుండా జాగ్రత్త పడాలని, ఇద్దరిలో సికిల్ సెల్ ఉన్నవారు పెళ్లి చేసుకోకూడదని,గిరిజనులలో ఎక్కువగా ఈ వ్యాధి వస్తుందని, పరీక్షలు తప్పకుండా చేయించుకోవాలని కోరారు.అనంతరము అక్కడ ఏర్పాటు చేసిన సికిల్ సెల్ వ్యాధి నిర్ధారణ పరీక్షల సెల్ లో మంత్రి రక్త పరీక్ష నమూనా ఇచ్చి వ్యాధి నిర్ధారణ పరీక్షల సెల్ పని తీరును పరిశీలించారు.ఈ కార్యక్రమంలో జిల్లా మెడికల్ కాలేజీ ప్రిన్సిపాల్ డాక్టర్ మోహన్లాల్, జిల్లా ప్రోగ్రామ్ ఆఫీసర్ పి రవీందర్, డెమో తిరుపతయ్య, మానిటరింగ్ సూపర్వైజర్స్ దుర్గారావు, సంపత్, భాస్కర్ ,సంపత్ రావు, రాయని గూడెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మిడ్ లెవెల్ హెల్త్ ప్రొవైడర్స్, వైద్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ముంపు ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలి జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్.

## చర్ల,దుమ్ముగూడెం మండలాల్లో పర్యటించిన కలెక్టర్.



భద్రాద్రి కొత్తగూడెం, జూన్ 19, వార్తమిర్రర్,వర్షాకాలం నేపథ్యంలో జిల్లాలోని ముంపు ప్రాంతాలపై అధికారులు ప్రత్యేక దృష్టిని సారించాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ సూచించారు. ఏజెన్సీ మండలాలైన చర్ల, దుమ్ముగూడెం ప్రాంతాల్లో ఆయన బుధవారం విస్తృతంగా పర్యటించారు. చర్ల మండలంలో దండుపేట, రాళ్ల గూడెం గ్రామాల్లో పర్యటించి ఇరిగేషన్, రెవిన్యూ అధికారుల నుంచి వివరాలు అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా కలెక్టర్ జితేష్ మాట్లాడుతూ జిల్లాలో ప్రతి ఏడాది వరదలు తాకిడి అధికంగా ఉంటున్న నేపథ్యంలో అధికారులు ఇప్పటి నుంచే అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ముఖ్యంగా ముంపు ప్రాంత గ్రామాలను గతంలో మాదిరిగా గుర్తించి వారికి సంబంధించిన పునరావాస కేంద్రాలను అప్పటికప్పుడు ఏర్పాటు చేసేందుకు ప్రణాళికలు రూపొందించాలని చెప్పారు. ప్రధానంగా ఏడు ముంపు మండలాల గ్రామాలపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని అన్నారు. గతంలో ఎక్కడెక్కడ పునరావాస క్రేంద్రాలను ఏర్పాటు చేశారో అదే మాదిరిగా ఇప్పుడు కూడా గుర్తించాలన్నారు. అదేవిధంగా ముంపు ప్రాంత ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా తీసుకోవాల్సిన ముందస్తు జాగ్రత్తల దృష్టి సారించాలన్నారు. గోదావరి పరివాహక ప్రాంతంలో ఎప్పటికప్పుడు అధికారులు పర్యవేక్షణ ఉండాలని,వరదల సమయంలో ఉద్యోగులు ఎవరు అనుమతి లేకుండా ముందస్తు సెలవులు తీసుకోవద్దని తెలిపారు. గతంలో మాదిరిగానే సమన్వయంతో సమష్టిగా పనిచేసి వరదలను విజయవంతంగా ఎదుర్కొనేందుకు సిద్ధం ఉండాలని అన్నారు. ముంపు గ్రామాల నుంచి ప్రజలను పునరావాస కేంద్రాలకు తరలించే దగ్గర నుంచి వారికి కల్పించాల్సిన మౌలిక వసతుల వరకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా చూడటమే ముఖ్యమన్నారు. వరదల సమయంలో ఎలాంటి ఆస్తి, ప్రాణ నష్టం జరగకుండా చూడటమే అందరి లక్ష్యంగా పనిచేయాలని చెప్పారు. ఇప్పటినుంచే తగు ప్రణాళికలు రూపొందించుకుంటూ ముందుకు సాగాలని కోరారు. ఈ సందర్భంగా చర్ల మండలంలో దేవరపల్లి, దుమ్ముగూడెం మండలంలో పర్ణశాల ప్రభుత్వ పాఠశాలలను జిల్లా కలెక్టర్ జితేష్ పరిశీలించారు. అమ్మ ఆదర్శ కమిటీల ద్వారా చేపడుతున్న అభివృద్ధి పనుల విషయంలో నిర్లక్ష్యం వహించకుండా త్వరితగతిన లక్ష్యాలను పూర్తి చేయాలని ఆదేశించారు. విద్యా సంవత్సరం ప్రారంభమైన నేపథ్యంలో బడి బయట ఉన్న పిల్లలను త్వరితగతిన గుర్తించి బడిలో చేర్పించేందుకు ఉపాధ్యాయులు కృషి చేయాలని అన్నారు. ప్రభుత్వ పాఠశాలల బలోపేతమే లక్ష్యంగా సర్కారు కృషి చేస్తుందని, మౌలిక వసతుల కల్పనే లక్ష్యంగా అమ్మ ఆదర్శ పాఠశాలలను ఎంపిక చేసి అభివృద్ధికి బాటలు వేస్తున్నామని కలెక్టర్ తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎస్పీడీసీఎల్ జి ఎం , భద్రాచలం ఆర్డీవో దామోదర్ రావు,ఇరిగేషన్ కార్యనిర్వాహక ఇంజనీర్ రాంప్రసాద్, డి ఈ .జే తిరుపతి, అసిస్టెంట్ ఇంజనీర్ ఉపేందర్, ఆర్డబ్ల్యూఎస్ ఏఈ రాము,చర్ల మరియు దుమ్ముగూడెం తాసిల్దార్లు, ఎంపీడీవోలు, వ్యవ సాధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మూడు నెలల చిన్నారికి అరుదైన పురస్కారం

## 80 ఫ్లాష్ కార్డులను గుర్తించినందుకు నోబురు వరల్డ్ రికార్డు అందుకున్న మూడు నెలల చిన్నారి



ఎల్బీనగర్ 19 జూన్ ఎల్బీనగర్ లో నివాసం ఉంటున్న తిరు కొల్లూరి శ్రీకాంత్ కుమార్ సూరి, ప్రవల్లిక దంపతులకు చిన్నారి కైరా జన్మించింది. మూడు నెలల వయసు రాగానే పండ్లు, కూరగాయలు, జంతువులు, పక్షులు మొదలైన 80 ఫ్లాష్ కార్డులను చిన్నారి కైరా గుర్తించింది. ఇంతటి ప్రతిభను కలిగిన కైరాను నోబుల్ వరల్డ్ రికార్డ్ అవార్డు వరించింది. కైరా ప్రతిభను గుర్తించిన తల్లిదండ్రులు ఆనందంలో మునిగిపోయారు. ఈ సందర్భంగా మల్కాజ్గిరి పార్లమెంటు సభ్యులు ఈటల రాజేందర్ ను కలసిన కైరా తల్లిదండ్రులు తమ కూతురు ప్రతిభను వెల్లడించారు. తమ కూతురుకు వచ్చిన నోబుల్ వరల్డ్ రికార్డు అవార్డును ఈటల రాజేందర్ కు చూపించడంతో ఆయన చిన్నారి కైరాను ఆశీర్వదిస్తూ మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఎంపీ ఈటెల రాజేందర్ అన్నారు. చిన్నారి కైరాకు నోబుల్ వరల్డ్ రికార్డు రికార్డును బహుకరించి అభినందించారు. రంగారెడ్డి జిల్లా అర్బన్ బిజెపి అధ్యక్షుడు సామారంగారెడ్డి,స్థానిక కార్పొరేటర్ చింతల అరుణ సురేందర్ యాదవ్, చిన్న యాదవ్ తదితరులు ఉన్నారు.



# అంగన్వాడి కేంద్రం లో సామూహిక శ్రీమంతాలు అక్షరాభ్యాసాలు అన్నప్రాసనలు

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి జూన్ 19రాయికల్ మండలం ఇటిక్యాల గ్రామంలో నాలుగవ అంగన్వాడి కేంద్రం నందు అంగన్వాడీ బడిబాట ముగింపు కార్యక్రమంలో భాగంగా ఈరోజు సామూహిక శ్రీమంతాలు అక్షరాభ్యాసాలు అన్నప్రాసనలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వచ్చిన గర్భవతులకు బాలింతలకు 0-5 సంవత్సరాల పిల్లల తల్లులకు పోషకాహారం గురించి ఆరోగ్యం గురించి అంగన్వాడి సెంటర్లో నిర్వహించే ప్రీ స్కూల్ కార్యక్రమాల గురించి తల్లులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో గర్భిణి బాలింతలు 0-5 సంవత్సరాల పిల్లల తల్లులు అంగన్వాడీ టీచర్స్ పార్వతి బుజ్జమ్మ సువర్ణ సుజాత అనురాధ, ఏఎన్ఎం రజిత, ఆశా వర్కర్ వనిత అంగన్వాడి ఆయాలు రమ్య, లావణ్య మహిళలు తదితరులు పాల్గొన్నారు.



# సికిల్ సెల్ అనిమియా నిర్మూలన ప్రత్యేక అవగాహన కార్యక్రమంలో పాల్గొన్న లంబాడి హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షులు భూక్యా సంతోష్ నాయక్

యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధియాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఆధ్వర్యంలో సికి సెల్ అనీమియా నిర్మూలన ప్రత్యేక ఆహ్వాన కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి లంబాడి హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షులు భూక్యా సంతోష్ నాయక్, సికిల్ అనే వ్యాధి గురించి విద్యార్థులకు మరియు హాజరైన సభ్యులకు ఆ వ్యాధి గురించి క్లుప్తంగా వివరించి ముఖ్యం గా దేశంలో ఈ వ్యాధి గిరిజన ప్రాంతాల్లో వ్యాపిస్తుంది, ఈ వ్యాధి జన్యుపరంగా వస్తుంది, ఈ వ్యాధి అంటూ వ్యాధి కాదు, ఎవరు అధైర్య పడాల్సిన అవసరం లేదు, దగ్గడం ద్వారా గాని, నీరు ద్వారా గాని, గాలి ద్వారా గాని ఈ వ్యాధి సోకదు, కేవలం తల్లిదండ్రుల నుంచి మాత్రమే ఇవ్యాధి జన్యు పరంగా సోకుతుంది కాబట్టి వ్యాధి గురించి తీసుకోవాల్సిన జాగ్రత్తలు పాటించాల్సిన నియమాల గురించి వివరించారు, ఈ కార్యక్రమంలో డి టి డి ఓ జిల్లా అధికారి కృష్ణన్ , మరియు జిల్లా డి యం హే యాచ్ ఓ, లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు గణేష్ నాయక్, డి టి డి ఓ అధికరూ మరియూ డి ఆర్ డి ఎ అధికారులు పాల్గొన్నారు



# లాలాపేటలో ఘనంగా రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు

సికింద్రాబాద్,వార్త మిర్రర్ జూన్ 19.... కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలను బుధవారం తార్నాక డివిజన్ వ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ఘనంగా నిర్వహించారు. లాలాపేటలోని ప్రభుత్వ ప్రసూతి హాస్పిటల్లో బాలింతలకు, గర్భిణీ స్త్రీలకు పండ్లు, పౌష్టికాహారాన్ని పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో టీపిసిసి కార్యదర్శి జీడీ అమర్ నాథ్ గౌడ్, తార్నాక డివిజన్ అధ్యక్షులు బ్రహ్మాజీ, గణేష్ యాదవ్, శైలెందర్, శేఖర్ గౌడ్, రవి, విశాల్, శషాంక్, హనుమంతు, ప్రసాద్, మహేష్ కుమార్, జక్రీ, అన్వర్

# రాష్ట్రంలోనే ములుగు జిల్లాను ప్రగతిపథంలో ఆదర్శంగా తీర్చిదిద్దాలి ::

# రాష్ట్ర పంచాయితీ రాజ్ గ్రామీణాభివృద్ధి స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క

## ప్రతి ఇంటికి సురక్షిత త్రాగునీరు అందించాలి.

## త్రాగునీటి పైపు లైన్ లీకేజీ మరమ్మతు పనులను వెను వెంటనే పూర్తి చేయాలి.



వెంకటాపూర్ మండలం. ములుగు జిల్లా. ములుగు జూన్ 19, వార్తా మిర్రర్, రాష్ట్రంలోనే ములుగు జిల్లాను ప్రగతిపథంలో ఆదర్శంగా తీర్చిదిద్దాలని, ప్రతి ఇంటికి సురక్షిత మంచి నీటిని అందించాలని రాష్ట్ర పంచాయితీ రాజ్ గ్రామీణాభివృద్ధి స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క అన్నారు.బుధవారం వేంకటాపూర్ మండల కేంద్రం లో 49.53 లక్షల రూపాయల నాబార్డ్ నిధులతో నిర్మాణం చేస్తున్నా మిషన్ భగీరథ అంతర్గత త్రాగునీటి పైపు లైన్ నిర్మాణాన్ని రాష్ట్ర పంచాయతీ రాజ్ గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క, జిల్లా కలెక్టర్ దివాకర టి ఎస్ , అదనపు కలెక్టర్ స్థానిక సంస్థల పి.శ్రీజ లతో కలిసి ప్రారంభించారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ప్రతి ఇంటికి సురక్షిత తాగునీటిని అందించాలని వర్షాకాలం లో ఎక్కువగా త్రాగునీటి పైపు లైన్ లు లీకేజీ అవ్వడం వల్ల ప్రజలు కలుషిత నీరు త్రాగి అనారోగ్యం పాలు అతున్నారని ఇలాంటి ఘటనలు మన ప్రాంతం లో జరగకుండా అధికారులు అప్రమత్తమై పైపు లైన్ లికేజీలు ఉంటే వెనువెంటనే మరమత్తులు పూర్తి చేయాలని అధికారులకు సూచించారు.వెంకటాపురం గ్రామం లో నూతనంగా ఏర్పాటు చేసుకున్న గృహాలకు నల్ల కలెక్షన్ లేకపోవడం తో స్థానిక ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వెంటనే 49.53 లక్షల రూపాయల నిధులతో నూతన పైపు లైన్ నిర్మాణం ప్రారంభించడం జరిగిందని తెలిపారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వెంకటపూర్ గ్రామం లో నూతనంగా ఏర్పాటు చేసుకున్న గృహాలకు నల్ల నీటి సరఫరా అధించాలనే ఉద్దేశ్యం తో స్థానిక మంత్రి ప్రత్యేక చొరవతో నూతన పైపు లైన్ నిర్మాణం ఏర్పాటు చేయడం జరుగుతుందని దీని ద్వారా 12 వార్డ్ లలోని 450 గృహాలకు సురక్షిత మంచినీరు సరఫరా చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్ డబ్ల్యూఎస్ ఎస్ ఈ మల్లేష్ , డి ఈ అజహార్ సయ్యద్, మండల ఎంపీపీ బుర్ర రజిత, ఎంపీటీసీ లు జంగిలి శ్రీలత, పోషల అనిత , తహసిల్దార్ సదానందం తదితరులు పాల్గొన్నారు.

# గంజాయి అక్రమ రవాణాను సమర్థవంతంగా అరికడుతున్న జిల్లా పోలీసులు

## పాల్వంచ,టేకులపల్లి పోలీస్ స్టేషన్ల పరిధిలో సుమారు రూ.90,00,000/- విలువ గల 360 కేజిల గంజాయిని స్వాధీనం చేసుకున్న పోలీసులు

## గంజాయి రవాణా చేస్తూ పట్టుబడిన వారిపై కఠిన చర్యలు తప్పవు : ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్



భద్రాది కొత్తగూడెం, జూన్ 19 వార్త మిర్రర్, గంజాయి అక్రమ రవాణాను నిరోధించేందుకు జిల్లాలో ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి రవాణాకు పాల్పడుతున్న వ్యక్తులపై చట్ట ప్రకారం కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్ ఈ రోజు ఒక ప్రకటనను వెల్లడించారు.టాస్క్ ఫోర్స్ పోలీసుల ప్రత్యేక నిఘాతో గంజాయి రవాణాను సమర్థవంతంగా అడ్డుకోవడం జరుగుతుందని అన్నారు.ఈ రోజు జిల్లాలోని రెండు పోలీస్ స్టేషన్ల పరిధిలో గంజాయి రవాణా చేస్తున్న వారిని పట్టుకుని భారీగా గంజాయిని స్వాధీనం చేసుకోవడం జరిగిందని తెలిపారు.పాల్వంచ పట్టణంలోని %+జజ% గౌడౌన్ ఎదురుగా సాయంత్రం 4 గంటల సమయంలో పాల్వంచ ఎస్సై-2 రాఘవ తన సిబ్బందితో కలిసి వాహన తనిఖీలు చేస్తుండగా ఒక మారుతి బలెనో %ూ10జఖ/=%9062 అను నంబరు గల కారులో తరలిస్తున్న 202 కిలోల గంజాయిని స్వాధీనం చేసుకోవడం జరిగింది.దీని విలువ సుమారుగా రూ.50,55,000/-లు ఉంటుంది. ఇట్టి గంజాయిని ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం,డొంకరాయి అటవీ ప్రాంతం నుండి మెగావత్ జైపాల్,%ూ/శీ%. లక్య,34 మోమిన్ పేట మండల్,వికారాబాద్ జిల్లా అను వ్యక్తి 100 ప్యాకెట్ల నిషేధిత గంజాయిని కారులో తరలిస్తూ పోలీసులకు పట్టుబడ్డాడు.టేకులపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని వెంకట్యా తండా వద్ద ఎస్సై సైదా రవుఫ్ తన సిబ్బందితో వాహన తనిఖీలు చేస్తుండగా ఒక మారుతి బ్రెజా TG03 0141లో కామారెడ్డి జిల్లాకు చెందిన ఇద్దరు వ్యక్తులు పెనుగొండ వెంకట రాజు మరియు బోదాసు తిరుపతిలు 79 ప్యాకెట్లలో 158 కేజీల గంజాయిని ఒరిస్సా రాష్ట్రం మల్కాన్ గిరి ప్రాంతం నుండి మహారాష్ట్ర,షోలాపూర్ నకు తరలిస్తుండగా పట్టుకోవడం జరిగింది.దీని విలువ సుమారుగా రూ.39,50,000/- ఉంటుంది.ఈ రోజు ఇట్టి రెండు ఘటనలలో సుమారుగా రూ.90,00,000/-(తొంభై లక్షలు) విలువ గల 360 కేజిల నిషేధిత గంజాయిని స్వాదీనం చేసుకుని రవాణాకు ఉపయోగించిన వాహనాలను సీజ్ చేసి అట్టి వ్యక్తులను అరెస్టు చేసి జైలుకు పంపడమైనది.

# తెలంగాణ కేబినెట్ సమావేశములో గ్రామ పంచాయతీ కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యల పై చర్చించాలి



వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి జూన్ 19జూన్ 21 న జరిగే తెలంగాణ మంత్రి వర్గ కేబినెట్ సమావేశములో పలు అభివృద్ధి సంక్షేమ పథకాల పై మరియు ఉద్యోగుల , పి,ఆర్,సీ, డీ , ఏ పై పలు కీలక అంశాల ఏజండపై ప్రభుత్వం ముఖ్య మంత్రి, మంత్రులు వీటిపై చర్చించుట హర్షించదగ్గ విషయం ,ఈ సమావేశములో తెలంగాణా రాష్ట్ర వ్యాప్తంగా 12769 పై చిలుకు గ్రామ పంచాయతీ లో మినిమం 53 వేల పైన గ్రామ పంచాయతీ లో వివిధ కేటగిరీల వారీగా పారి శుద్య కార్మికులు, ఎలక్ట్రీషియన్ లు, పంపు ఆపరేటర్లు, ట్రాక్టర్ డ్రైవర్లు,కారిబార్లు వీరంతా గత 20 నుండి 30 సంవత్సరాల పై నిత్యం గ్రామీణ ప్రాంత ప్రజలకు సేవలందించటములో ముందుండి కీలక పాత్ర వహించే ఈ కార్మికులకు గత ప్రభుత్వం 2918 పంచాయతీరాజ్ వ్యవస్థ (చట్టం)తీసుకొచ్చింది ఈ పంచాయతీ రాజ్ చట్టం ప్రకారం 2011 జనాభా లెక్కల ప్రకారం 500 వందలకు ఒక గ్రామ పంచాయతీ ల వారీగా 2018 ఆగస్టు 02 నుండి నూతన గౌరవ పాలక వర్గం ఏర్పాటు అయింది. దీని వలన గ్రామ పంచాయతీ లో 500 వందల జనాభా కు ఒకరు ఉండాలనే నిబంధన తీసుకొచ్చినందున ఆ ఒకరి పేరు మల్టీ పర్పస్ వర్కర్ గా జీ,వో, నంబర్ 51 ని జారీ చేసింది ఈ జీ ,వో ప్రకారం ఆ ఒక్క మల్టీ పర్పస్ వర్కర్, వీధి లైట్స్,శానిటేషన్, మంచి నీటి సరఫరా, ట్రాక్టర్ నడపాలి, ఆఫీస్ టాక్స్,నల్లా టాక్స్ చేయాలి ఈ వర్కర్ పేరు మల్టీ పర్పస్ వర్కర్ గా ఈ నిబంధన వలన గత కొన్ని సంవత్సరాలుగా అనుభవం ఉన్న వారు ఒకరి. వేతనం ఇద్దరు,ఇద్దరి వేతనం నలుగురు పంచు కోవటం వలన 3000/- వేల నుండి 4000/- వేల వేతనాలు రావటం వలన మేము, మా పిల్లలు, మా కార్మికుల కుటుంబాలను పోషించుకునే స్థోమతలో లేమని ఎన్నో సార్లు గత (టీ,ఆర్,యస్,) ప్రభుత్వానికి మొర పెట్టుకున్నాం చివరికి నిరసన ధర్నాలు, సమ్మెలు చేసిన ప్రభుత్వం ముగింపు సమయములో మూడు రోజులలో ముఖ్యమంత్రి దృష్టికి, ఆర్థిక శాఖ మంత్రి దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరిస్తామని ఈ పేద దళిత బడుగు బలహీన వర్గాలకు చెందిన ఈ కార్మికులకు మోసం చేసి ఎన్నికలకు వెళ్ళింది, కావున తెలంగాణా గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ సీఐటీయూ రాష్ట్ర కమిటీ గౌరవ కాంగ్రెస్ పార్టీ పిసిసి కార్యాలయంలో గాంధీ భవన్ లో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే మల్టీ పర్పస్ వర్కర్ రద్దు చేయాలని,జీ,వో, నెంబర్ 51నీ సవరించాలని పర్మినెంట్ చేయాలని,వేతనాలు గ్రాంటూ ద్వారా ప్రభుత్వం ఇవ్వాలని కోరుతూ వినతి పత్రం ఇవ్వటం జరిగింది, ఈ వినతి పత్రములోని అంశాల పై కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే అమలు చేస్తామని “” మ్యాన్ పేస్టు “”లో పెట్టినందుకు మా కమిటీ తరుపున ధన్యవాదములు తెల్పుతున్నాం, 21న జరిగే మంత్రి వర్గ సమావేశం లో ముఖ్యమంత్రి, మంత్రి , పంచాయతీ పరిధి మంత్రి వర్యులు సీతక్క ,అధికారులు కూడా ఈ పేద కార్మికులపై దృష్టి సారించారు. మా యొక్క వేతనాలపై పర్మినెంట్, మల్టీ పర్పస్ వర్కర్ పై రద్దు చేయాలని,జీ,వో 51 సవరించాలని వీటి పై కూడా చర్చించాలని ఆశ భావముతో ఈ కార్మికులు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాం అని తెలంగాణా గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ సీఐటీయూ జగిత్యాల జిల్లా కమిటీ కార్యదర్శి పులి మల్లేశం ఒక ప్రకటనలో తెలిపారు.

# విద్యార్థులకు టీషర్ట్ ల పంపిణి.



కోరుట్ల వార్త మిర్రర్ ప్రతినిధి, జూన్ 19.కోరుట్ల కు చెందిన ప్రముఖ వ్యాపార వేత్త నీలి కాశీనాథం జన్మదినం సందర్భంగా తక్కళ్లపల్లి గ్రామం లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో వంద మంది విద్యార్థులకు టీ షర్టులు పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయుడు మోటూరి రవీందర్, అధ్యాపకులు కురగాయల శ్రీహరి నీలి కాశీనాథంను అభినందించారు.




## రాహుల్ గాంధీ బర్త్ డే సందర్భంగా విద్యార్థులకు స్టేషనరీ పంపిణీ చేసిన ఆదం సంతోష్ కుమార్

సికింద్రాబాద్, వార్త మిర్రర్ జూన్ 19.... రాహుల్ గాంధీ జన్మదిన వేడుకల సందర్భంగా బౌద్ధ నగర్ లోని ఎల్ నారాయణ్ నగర్ ప్రభుత్వ బాలుర మరియు బాలికల పాఠశాలల్లో విద్యార్థులకు పుస్తకాలు మరియు స్టేషనరీ వస్తువుల ను సికింద్రాబాద్ అసెంబ్లీ నియోజకవర్గం మరియు సికింద్రాబాద్ నియోజకవర్గ ఇన్చార్జి ఆదం సంతోష్ కుమార్ పంపిణీ చేశారు.



## ప్రజా సమస్యలు పరిష్కరించేందుకు ఫిర్యాదులు రోజు స్వీకరిస్తాం మున్సిపల్ కమిషనర్ యూసఫ్

మిర్యాలగూడ, జూన్ 19:-( వార్త మిర్రర్) మిర్యాలగూడ మునిసిపల్ పరిధిలో ప్రజాసమస్యలు తెలుసుకుని పరిష్కరించేందుకు ప్రతి రోజు ఫిర్యాదులు స్వీకరిస్తామని, అదేవిధంగా ప్రతి సోమవారం ప్రజావాణిలో కూడా స్వీకరిస్తామని స్థానిక మున్సిపల్ కమిషనర్ ఎండీ.యూసుఫ్ తెలిపారు. బుధవారం స్థానిక మున్సిపల్ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఫిర్యాదుల స్వీకరణకు ప్రతి రోజూ ఉదయం 9 గంటల నుండి ఇద్దరు సిబ్బంది అందుబాటులో ఉంటారని ఆయన తెలిపారు. అదేవిధంగా మున్సిపల్ పరిధిలో ఇళ్ల నిర్మాణానికి టీఎస్ పాస్ ద్వారా ఆన్ లైన్ లో దరఖాస్తు చేసుకుని అనుమతి పొందవచ్చని ఆయన అన్నారు. మున్సిపల్ కార్యాలయంలో జనన, మరణ ధ్రువీకరణ పత్రాలు, ఆస్తి మార్పిడి తదితర పనులకు మధ్య దళారులను ఆశ్రయించకుండ నేరుగా దరఖాస్తు చేసుకోవాలని, నిర్ణీత గడువులో ధ్రువీకరణ పత్రాలు అందజేస్థామన్నారు. అక్రమ నిర్మాణాలు జరిగితే ఫిర్యాదు చేయాలని వెంటనే చర్యలు తీసుకుంటామని, వాటిపై వంద శాతం ఆస్తి పన్ను విధిస్తామని ఆయన చెప్పారు. ప్రజాపాలన కింద గురువారం నుండి దరఖాస్తులు స్వీకరిస్తామని, అర్హులు దరఖాస్తు చేసుకోవాలని కోరారు. సమావేశంలో మునిసిపల్ ఇంజనీర్ వెంకన్న, టీపిఓ సోమయ్య, రెవెన్యూ ఆఫీసర్ టీ.కళ్యాణి, అకౌంటెంట్ డి. కళ్యాణి, శానిటరీ ఇన్స్పెక్టర్ వెంకటరమణ, మెప్మా టీఎంసి బక్కయ్య, జెఎఓ ధనుంజయ, హెల్త్ అసిస్టెంట్ కిరణ్, జూనియర్ అసిస్టెంట్ దయాకర్ రెడ్డి, పర్యావరణ ఇంజనీర్ శ్వేతలు పాల్గొన్నారు.



# తెలంగాణ రాష్ట్ర లారీ యజమానుల సమస్యల పైన నిరంతరం పోరాడుతాం

## తెలంగాణ మైన్స్ అండ్ సాండ్ లారీ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు సుర్వి దామోదర్ గౌడ్

యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి ఉమ్మడి నల్లగొండ జిల్లా చౌటుప్పల్ డివిజన్లో సర్వసభ్య సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లారీ యజమానుల సంక్షేమానికి , టీజీఎస్ ఎం.ఎల్.ఎ ఎల్లవేళలా కృషి చేస్తుందని ప్రతి సమస్యకు పరిష్కార మార్గం దిశగా అడుగులు వేస్తుందని ఆయన అన్నారు. ఈ సందర్భంగా ఉమ్మడి నల్లగొండ జిల్లా చౌటుప్పల్ డివిజన్లో జిల్లాకు సంబంధించిన , రాష్ట్ర ఉపాధ్యక్షులుగా సుర్వి రాష్ట్ర కార్యదర్శిగా తుమ్మల పవన్ కళ్యాణ్ రెడ్డి గార్లని నూతనంగా నియమించడం జరిగింది.ఈ కార్యక్రమంలో లారీ యజమానులు అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

## మెట్టుగూడలో ఘనంగా రాహుల్ జన్మదిన వేడుకలు




సికింద్రాబాద్, వార్త మిర్రర్ జూన్ 19.... కాంగ్రెస్ పార్టీ అగ్ర నాయకులు రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలను బుధవారం మెట్టుగూడ డివిజన్ లో ఘనంగా నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ డివిజన్ అధ్యక్షుడు రవిచంద్రకుమార్ అధ్యక్షతన జరిగిన ఈ వేడుకల్లో టీపీసిసి కార్యదర్శి బి. యెహేజ్కిల్ ముఖ్యతిధిగా పాల్గొని బర్త్ డే కేక్ కట్ చేశారు. ఈ కార్యక్రమంలో రాల్సన్ జోషప్, జలంధర్ రెడ్డి, జయరాజ్ తదితరులున్నారు.



## కుమ్మర శాలివాహన సంఘం ఆధ్వర్యంలో ఘనంగా బోనాల పండగ

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి జూన్ 19

రాయికల్ పట్టణం లోని కుమ్మర (శాలివాహన సంఘం) ఆధ్వర్యంలో అంగరంగ వైభవం గా బోనాల పండగ ఘనంగా నిర్వహించారు. పట్టణం లోని మహాలక్ష్మి ఆలయం, ఎల్లమ్మ ఆలయం, పోచమ్మ ఆలయం , తాతమ్మ ఆలయము లలో సంఘం సమక్షంలో సభ్యులు బోనాలను సమర్పించారు. ఈ కార్యక్రమం లో సంఘం అధ్యక్షులు కొత్తపల్లి గంగారాం, ఉపాధ్యక్షులు మామిడి పెల్లి మల్లయ్య, కోశాధికారి కొత్తపల్లి గంగాధర్, ప్రధాన కార్యదర్శి గంగాధరి సురేష్, సంయుక్త కార్యదర్శి తుంపేట రాజు, కార్యవర్గ సభ్యులు కొత్తపెల్లి గంగారం, గంగాధరి రాజేష్ ,గంగాధరి గంగాధర్, కొడిమ్యాల మహేష్, సంఘం సభ్యులు రెడ్డి, రాజం, రాజేష్, సభ్యులు మరియు సంఘ సభ్యులు పాల్గొన్నారు.

## క్రేన్ సహాయంతో రాహుల్ గాంధీకి ఫ్లవర్స్ చల్లి బర్త్డే విషెస్ చెప్పిన కిషోర్ యాదవ్



సికింద్రాబాద్, వార్త మిర్రర్ జూన్ 19.. కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలను కాంగ్రెస్ శ్రేణులు వివిధ తరహాలో జరుపుకొని సంబరాలు చేసుకున్నారు. సికింద్రాబాద్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు కిషోర్ యాదవ్ రాహుల్ గాంధీ భారీ కటౌట్ కు క్రేన్ సహాయంతో పూలు చల్లి అభిమానాన్ని చాటుకున్నాడు. కాంగ్రెస్ పార్టీ తోనే అభివృద్ధి సాధ్యమని కిషోర్ యాదవ్ పేర్కొన్నారు. సీఎం రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో అభివృద్ధి, సంక్షేమం దిశగా పాలన కొనసాగుతుందన్నారు.



## నూతన వైద్య, ఆరోగ్య శాఖ అధికారి కి ఘనంగా సత్కారం

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి జూన్ 19జగిత్యాల జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారిగా ఇటీవల బాద్యతలు స్వీకరించిన డాక్టర్ ఎండి సమియోద్దీన్ ని బుధవారం రోజున జగిత్యాల జిల్లా మెడికల్ జాక్ చైర్మన్ మరియు టీఎన్జీవో మెడికల్ ఫోరం జిల్లా అధ్యక్షులు ఏనుగంటి రాజేశం ఆధ్వర్యంలో కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ నాయకులు లింగ రామ్మోహన్ విజయభాస్కర్ ,దేవన్న , శ్రీనివాస్ ,హరి, హెల్త్ ఎక్స్టెన్షన్ ఆఫీసర్ నాయకులు శ్రీధర్, ఏ .సతీష్ కుమార్ ,సాగర్ రావు, రామకుమార్ , శ్రీనివాస్ ,రమేష్ , మరియు జగిత్యాల జిల్లా జాయింట్ యాక్షన్ కమిటీ నాయకులు కలిసి శాలువాలతో పుష్ప గుచ్చాలు అందించి ఘనంగా సత్కరించి అభినందనలు తెలిపారు.



## మాణికేశ్వరీనగర్ బస్తీలో ప్రభుత్వ ఆసుపత్రి.... ఐటిఐ కాలేజ్ ను నిర్మించాలని డిప్యూటీ మేయర్ కు శ్రీరామ గండికోట వడ్డెర సొసైటీ వినతి

తార్నాక, జూన్ 19 అధికంగా నిరుపేద, మధ్యతరగతి ప్రజలుండే మాణికేశ్వరీనగర్ బస్తీలో ఐటీఐ కాలేజ్, వంద పడకల ప్రభుత్వ ఆసుపత్రిని నిర్మించాలని కోరుతూ శ్రీరామ గండికోట వడ్డెర సొసైటీ అధ్యక్షులు గండి కోట కుమార్ నగర డిప్యూటీ మేయర్ శ్రీలత శోభన్ రెడ్డికి వినతిపత్రాన్ని అందజేశారు. అదేవిదంగా సుమారు 25 సంవత్సరాల క్రితం అప్పుడున్న ఐదు వేల జనాబాకు అనుగుణంగా డ్రైనేజీ పైపులు ఏర్పాటు చేశారని నేడు బస్తీలో 50వేల మంది జనాభా పెరిగిందని దానికి అనుగుణంగా డ్రైనేజీ పైపులను మార్చాలని కోరారు. అదేవిదంగా దోమల సమస్యను పరిష్కరించాలని, అర్హులైన వృద్ధులకు పెన్షన్లు రావడంలేదని వినతిపత్రంలో కోరారు. విద్యుత్ స్థంబాలను మార్చాలని, ఫేజ్2 కమ్యూనిటీ హాల్లో అదనపు ఫ్లోర్ ను నిర్మించాలని, అక్కడే బాత్రూంలను ఏర్పాటు చేయాలని గండికోట కుమార్ కోరారు. వినతిపత్రం అందజేసిన వారిలో శ్రీరామ గండికోట వడ్డెర సొసైటీ ఉపాధ్యక్షులు జి. శ్రీనివాస్, కార్యదర్శి జి. కిరణ్, జాయింట్ సెక్రెటరీ జి. దుర్గేష్, యాదయ్య, కుమార్, గిరి, శివ, నవీన్, లక్ష్మణ్, నవీన్ తో పాటు పలువురు పాల్గొన్నారు.



## విజయ డెయిరీ అధికారులు, లేబర్ ఆఫీసర్, కాంట్రాక్టర్లతో కుమ్మక్కు......తెలంగాణ మినీ లారీ ఓనర్స్ అసోసియేషన్

సికింద్రాబాద్, వార్త మిర్రర్ జూన్ 19.... విజయ డెయిరీ ఎదుట ట్రాన్స్ ఫోర్ట్ కార్మికుల ధర్నా నిర్వహించారు. ఈఎస్ఐ, పీఎఫ్ చెల్లించడం లేదని ట్రాన్స్ పోర్ట్ కార్మికులు ఆరోపించారు. ఈ మేరకు బుధవారం లాలాపేటలోని విజయ డెయిరీ విజయ భవన్ ముందు తెలంగాణ మినీ లారీ ఓనర్స్ ఆసోసియేషన్ ఆధ్వర్యంలో కార్మికులు ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత మూడు సంవత్సరాల నుంచి ఈఎస్ఐ, పీఎఫ్ చెల్లించడం లేదని తెలిపారు. చాలీ చాలని వేతనాలతో జీవనం కష్టతరంగా మారిందన్నారు. కాంట్రాక్టర్లు తమకు వేతనాలు సకాలంలో ఇవ్వడంతో పాటు ఈఎసఐ, పీఎఫ్ సదుపాయం కల్పించాలని కోరారు. దీనిపై డెయిరీ అధికారులు, ప్రభుత్వం స్పందించి తమకు న్యాయం చేయాలనీ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ అధ్యక్షులు కొరపాక అంజి, బాల్ రాజు, సెక్రటరీ హమీద్ ఖాన్, సాదిక్, హుస్సేన్, నయీమ్, పత్తి, కరుణ, బాలకృష్ణ, ఉమాకాంత్ తదితరులు పాల్గొన్నారు.



## ఉమ్మడి మేడిపల్లి మండలంలో ఘనంగా రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు.

వార్త మిర్రర్ మేడిపల్లి ప్రతినిధి జూన్ 19: జగిత్యాల జిల్లా ఉమ్మడి మేడిపల్లి మండల కేంద్రంలో బుధవారం రోజున మండల కాంగ్రెస్ పార్టీ తరుపున వేములవాడ నియోజకవర్గ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ఆదేశాల మేరకు రాహుల్ గాంధీ జన్మదిన సందర్భంగా కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ ఇలాంటి పుట్టినరోజు వేడుకలు మరెన్నో జరుపుకోవాలని ఆ భగవంతుని ఆశీస్సులు ఎల్లవేళలా ఉండి వారి సేవలు దేశానికి అందించడానికి ఆ దేవుని యొక్క దీవెనలు ఉండాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో భీమరం మండల అధ్యక్షుడు సింగిరెడ్డి నరేష్ రెడ్డి, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ గడ్డం జలంధర్, ప్రధాన కార్యదర్శి శ్రీపతి దామోదర్, ఉప అధ్యక్షుడు మార్గం నర్సిరెడ్డి, అధికార ప్రతినిధి చేవూరు నాగరాజ్, జిల్లా నాయకులు ఉరుమడ్ల లక్ష్మణ్, నీరటి మల్లేశం, భీమారం మండల ఉపాధ్యక్షులు తోకల నర్సయ్య, బీసీ సెల్ అధ్యక్షులు ముంజ కిషన్, ఉపాధ్యక్షులు ఆదిరెడ్డి, కిషన్ సెల్ అధ్యక్షులు ఏలేటి మహేష్, భీమారం మండల అధికార ప్రతినిధి ఎనుగంటి హరీష్ సోషల్ మీడియా కోఆర్డినేటర్ అరుణ్ సీనియర్ నాయకులు చెక్కపల్లి సంజీవ్, బొమ్మన ప్రశాంత్, పుల్లూరి దేవయ్య, పిడమల్ల గంగాధర్, ప్యాట నారాయణ, పుట్ట రాజేందర్,దువ్వాస గంగాధర్, చెక్కపల్లి శంకర్, మొగుల్ల మధు, సురకంటి రాజారెడ్డి, పల్లి భూమయ్య, ఉమ్మడి రవి, చెక్కపల్లి భూమేష్, ఆర్మూరి ప్రవీణ్,కార్తిక్ తదిరులు పాల్గొన్నారు...




## ఘనంగా రాహుల్ గాంధీ జన్మ దిన వేడుకలు

మందమర్రి జూన్ 19: వార్త మిర్రర్ ప్రతినిధి రాయ బరేలి పార్లమెంట్ సభ్యుడు రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. బుధవారం హైదరాబాదులోని అమీర్పేట్ జి హెచ్ ఎం సి పారశుద్ధి కార్మికులకు పండ్లు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా యువజన కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి మహంత్ అర్జున్ కుమార్ మాట్లాడుతూనిన్నటి త్యాగాలకు వారసుడు, రేపటి తరానికి మార్గదర్శకులు, భారతదేశాన్ని ప్రగతిశీల భవిష్యత్తు వైపు నడిపించ గలిగే ఏకైక వ్యక్తి, నవ యువ నాయకుడు రాహుల్ గాంధీ అని ఆయన స్పష్టం చేశారు.

# ఘనంగా ఎమ్మెల్యే బాలు నాయక్ ఆధ్వర్యంలో రాహుల్ గాంధీ పుట్టిన రోజు వేడుకలు





దేవరకొండ జూన్ 19 వార్తా మిర్రర్ :రాహుల్ గాంధీ జన్మదినాన్ని పురస్కరించుకొని బుధవారం నాడు దేవరకొండ పట్టణంలోని ఎమ్మెల్యే నివాసం వద్ద కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కేక్ కటింగ్ కార్యక్రమంలో పాల్గొన్న దేవరకొండ ఎమ్మెల్యేబాలు నాయక్. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బాలునాయక్ మాట్లాడుతూ రాహుల్ గాంధీ చేపట్టిన భారత్ జోడో యాత్ర ద్వారా భారత దేశంలో పర్యటించి ప్రజాస్వామ్య విలువలను కాపాడుతూ ప్రజా సంరక్షణకు కృషి చేసినటువంటి మహానాయకుడు రాహుల్ గాంధీ అని వారు అన్నారు.భారత రాజ్యాంగం ప్రజాస్వామ్యం హక్కుల కోసం నిరంతరం పోరాడుతున్నటువంటి యువనేత రాహుల్ గాంధీ అని అవినీతి అక్రమాలకు వ్యతిరేకంగా పోరాడుతూ యువతకు మార్గదర్శకంగా నిలుస్తున్న నాయకుడు అని కొనియాడారు. అనంతరం పట్టణంలో మహాలక్ష్మి మహిళా మండలి వసతి గృహనికి సందర్శించి వయోవృద్ధ స్త్రీలను పండ్లు పంపిణీ చేశారు.రాహూల్ గాంధీ జన్మదినం సందర్భంగా వయో వృద్దులకు నిధులు లేక ఆగిపోయిన వసతి గృహ పనులను తన సొంత నిధులతో నిర్మిస్తానని హామీ ఇచ్చి సంబంధించిన అధికారులను ఫోన్లో ఆదేశించడం జరిగింది.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు,నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజా ప్రతినిధులు,కార్యకర్తలు, యువకులు తదితరులు పాల్గొన్నారు.అభిమానులు పాల్గొన్నారు.

## రాష్ట్ర విద్యాశాఖ మంత్రిని ప్రభుత్వం తక్షణమే నియమించాలి ఏబీవీపీ రాష్ట్ర నాయకులు యలమల గోపీచంద్



దేవరకొండ జూన్ 19 వార్త మిర్రర్ :తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వెంటనే విద్యాశాఖ మంత్రిని నియమించాలని ఏబీవీపీ రాష్ట్ర నాయకులు యలమల గోపీచంద్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యాసంస్థలు ప్రారంభమైనప్పటికి విద్యాశాఖ కు మంత్రిని నియమించకపోవడం రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పరిపాలన చేతగానితనం అని అన్నారు.మద్యం శాఖ మీద ఉన్నంత దృష్టి విద్యాశాఖ పై ఉండకుండా వివరిస్తూ ఈరాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికైనా విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొనివిద్యాశాఖకు మంత్రిని నియమించాలని కోరారు. ఎన్నికల్లో కల్లబొల్లి కబుర్లు,మోసపూరితమైన వాగ్దానాలతో గద్దెనెక్కిన కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకివచ్చి ఆరు నెలలు గడుస్తున్నా విద్యా శాఖ మంత్రిని నియమించక పోవడంఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. విద్యార్థులకు దిశా నిర్దేశం చేయాల్సిన శాఖకు మంత్రి లేకపోవడం వల్ల సమయానుకూలంగానిర్ణయాలు తీసుకోలేక పోతున్నారని వెల్లడించారు. రానున్న రోజుల్లో అన్నిపరీక్షలు నిర్వహించడంతో పాటు పలు రాష్ట్ర జాతీయ స్థాయి ప్రవేశ పరీక్షలను పటిష్టంగా నిర్వహించాల్సి ఉంది అన్నారు. ఇందుకు అనుగుణంగా విద్యాశాఖకు శక్షణమే మంత్రిని నియమించి ఆ సమస్యలు పరిష్కరించాలని కోరారు..



## మ్యారేజ్ బ్యూరో అసోసియేషన్ జనరల్ బాడీ సమావేశం

సికింద్రాబాద్,వార్త మిర్రర్ జూన్ 19....మ్యారేజ్ బ్యూరో వెల్ఫేర్ అసోసియేషన్ జనరల్బాడి సమావేశాన్ని బుధవారం నిర్వహించారు. ఈ సమావేశంలో పలు సమస్యలపై చర్చించారు. వచ్చే ఫిబ్రవరిలో ఆదర్శ వివాహాలు చేయుటకు తీర్మాణం చేసినట్లు అసోసియేషన్ అధ్యక్షులు జె. నందన్న తెలిపారు. గతంలో 8 జంటలకు ఆదర్శ వివాహాలు జరిపించినట్లు పేర్కొన్నారు. 2025 ఫిబ్రవరిలో ఆదర్శ వివాహాలను జరుపతలపెట్టామన్నారు. కావునా ఎవరైనా ఆదర్శ వివాహాలు చేసుకునే వారు ఫోన్ 30 9392348185, 7981705919, 9160525353.9912929060, 9652457014 లలో సంప్రదించాలనీ కోరారు. ఈ సమావేశంలో అసోసియేషన్ సభ్యులు బాల రాజ్ గౌడ్, రామలింగం, రాజమల్లు, కుక్కల శ్రీను, రేణుకమ్మ, సుగుణమ్మ, సీమ, భారతమ్మ, మంజుల, హేమ, శకుంతల తదితరులున్నారు.

## విద్యాహక్కు చట్టం 2009 ప్రకారం ప్రైవేట్ పాఠశాలలు నిబంధనలు పాటించాలి

### ఇష్టానుసారంగా విద్యార్థుల తల్లిదండ్రులను దోచుకుంటున్న ప్రైవేటు పాఠశాలలు

### రాష్ట్ర అధ్యక్షులు కొర్ర కిషన్ నాయక్



దేవరకొండ జూన్ 19 వార్త మిర్రర్ ::విద్యాహక్కు చట్టం 2009 ప్రకారం ప్రతి ప్రైవేట్ పాఠశాలలో 25% సీట్లు కేటాయించబడింది అని ఆర్టీఐ రాష్ట్ర అధ్యక్షులు కొర్ర కిషన్ నాయక్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పిల్లల వయస్సు 6 సంవత్సరం రాష్ట్ర ప్రభుత్వం అనుమతి పొందిన ప్రైవెట్ విద్యా సంస్థలలో నివాసం ప్రాంతం నుండి 1కిలోమీటర్ పరిధిలోని పాఠశాలలు 10 పాఠశాల వరకు నమోదు చేసుకోవచ్చు అని లాటరీ పద్దతిలో ఆయా పాఠశాలల లో సీట్లు కేటాయించబడతాయని ఆయన అన్నాడు. 1వ తరగతి చేరికతో ప్రారంభమై పిల్లలు చదువు 8వ తరగతి వరకు అదే పాఠశాలలో కొనసాగుతుంది అని పాఠ పుస్తకాలు పాఠశాల యూనిఫాం తదితరులు ఉచితంగా పాఠశాల వారే ఇవ్వాలి అని అందుకు ఖర్చు మొత్తం ప్రభుత్వం ప్రైవెట్ పాఠశాల వారికీ ఇస్తారు అని ఆయన అన్నారు.జీఓ నెంబరు -1 1994 ప్రకారం ఐదు శాతానికి తగ్గకుండా లాభాలను మాత్రమే ఆశించాలి అని వసూలు చేసిన ఫీజుల నుండి 50% మొత్తాన్ని ఉపాధ్యాయులకు వేతనాలుగా చెల్లించాలి అని ప్రతి ఏడాది వార్షిక నివేదికలు, ఆడిట్ రిపోర్ట్ ను ప్రభుత్వానికి సమర్పించాలి అని ఆయన తెలిపారు. జీఓ నెంబరు 42 2010 ప్రకారం ఫీజులు పెంచాలంటే డిస్ట్రిక్ట్ ఫీ రెగ్యులేషన్ కమిటీ (డీఎఫ్ఆర్సీ) అనుమతి తీసుకోవాలి అని వారు తెలిపారు.జీఓ 246 ప్రకారం పాఠశాలలా నిర్వహణలో సమాజాన్ని భాగస్వామ్యం చేయాలి అని,సిబియస్ ఈ చట్ట ప్రకారం ప్రతి పాఠశాలలో పేరెంట్ టీచర్ అసోసియేషన్ ఏర్పాటు చేసుకోవాలి అని ఈ అసోసియేషన్ లో ఇద్దరు తల్లిదండ్రులకు భాగస్వామ్యం కల్పించి వారిని సంప్రదించిన తరువాతనే ఫిజులను పెంచాలి అని వివరించారు.జీఓ నెంబరు 91, 2009 ప్రకారం వన్ టైం ఫిజుగా అప్లికేషన్ రూ. 100,రిజిస్ట్రేషన్ ఫిజుగా రూ. 500, రిఫన్దబుల్ కాషన్ డిపాజిట్ రూ. 5000 లకు మిచకుండా తీసుకోవాలి అని,జీవో లోని సెక్షన్ 1(సీ) ప్రకారం పాఠ్య పుస్తకాలు, స్టేషనరి, యూనిఫాంలను స్కూల్ యాజమాన్యం సూచించే చోటే కొనాలన్న కచ్చితమైన నిబంధనలేమి పెట్టవద్దు అని వీటి అమ్మకాలను పాఠశాలలలో కౌంటర్లు ఏర్పాటు చేయరాదు అని విద్యార్థుల తల్లిదండ్రులకు నచ్చిన షాపులో కొనుగోలు చేయవచ్చు అని ౦.డీఎస్ఈ నెంబరు780,2013 సెక్షన్ 8(1) ప్రకారం పాఠశాలల బోర్డులపై ఇంటర్నేషనల్, ఐఐటీ, ఒలంపియాడ్, కాన్స ప్ట్, ఈటెక్నో, ఈ శాస్త్ర అన్న తోకలేవి తగించరాదు అని కేవలం పాఠశాల అని మాత్రమే బోర్డుపై ఉంచాలి అని ఆయన పేర్కొన్నారు.




## అల్ఫోర్స్ స్మార్ట్ స్కూల్ కరపత్రాలు దగ్ధం

మందమర్రి జూన్ 19: వార్త మిర్రర్ ప్రతినిధి మంచిర్యాల జిల్లా కేంద్రం కాలేజ్ రోడ్ లో ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా ఎలాంటి అనుమతులు లేకుండా ఆల్ ఫోర్స్ స్మార్ట్ స్కూల్ ఏర్పాటు చేసి అక్రమంగా అడ్మిషన్లు చేస్తున్నారనీ పాఠశాలలో టై, బెల్టు, బుక్స్ అమ్ముతూ విద్యార్థులను వారి తల్లిదండ్రులను మోసం చేస్తున్నారనీ ఐక్య విద్యార్థి సంఘాల నాయకులు అన్నారు.బుధవారం పట్టణంలో పాఠశాల కరపత్రాలను దహనం చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఐఐటీ, నీట్, ఫౌండేషన్ అని చెప్తూ లక్షల్లో ఫీజులు వసూలు చేస్తూ ధనార్జనే ధ్యేయంగా దోచుకుంటున్నప్పటికి విద్యాశాఖ అధికారులు చూసి చూడనట్లుగా వ్యవహరించడం సిగ్గుచేటని మండిపడ్డారు. ఇప్పటికైనా జిల్లా విద్యాశాఖ అధికారులు స్పందించి ఆ యొక్క పాఠశాలను సీజ్ చేసి వారి పై క్రిమినల్ కేసులు నమోదు చేసి వారికి అనుమతులు ఇవ్వొద్దని డిమాండ్ చేశారు లేని పక్షంలో ఐక్య విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ఐక్య విద్యార్థి సంఘాల నాయకులు జుమ్మిడి గోపాల్, జాగిరి రాజేష్, బచ్చలి ప్రవీణ్ కుమార్, షేక్ సల్మాన్ పాషా, చేరాల వంశీ, పురేళ్ల నితీష్, నస్పూర్ అఖిల్, జాడి నరేందర్ లు పాల్గొన్నారు.



## ఘనంగా యువజన కాంగ్రెస్ అధ్యక్షులు రమేష్ నాయక్ జన్మదిన వేడుకలు

### పుట్టినరోజు వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే బాలు నాయక్

దేవరకొండ జూన్ 19 వార్త మిర్రర్ :యువత రాజకీయాల్లో కీలక పాత్ర పోషించాలని కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి యువత ముందడుగు వేయాలని ఎమ్మెల్యే బాలునాయక్ అన్నారు. బుధవారం నాడు స్థానిక ఎమ్మెల్యే నివాసంలో నేరేడు గోమ్ము మండలం యువజన కాంగ్రెస్ అధ్యక్షులు కాచరాజు పల్లి గ్రామవాసి వాంకునవత్ రమేష్ నాయక్ జన్మదిన సందర్భంగా ఏర్పాటుచేసిన పుట్టినరోజు వేడుకలకు ముఖ్యఅతిథిగా దేవరకొండ ఎమ్మెల్యే బాలునాయక్ హాజరయ్యారు. జన్మదిన వేడుకల్లో పాల్గొని కేక్ కట్ చేయించి రమేష్ నాయకులు శాలువాతో సత్కరించి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. వారితోపాటు కొర్ర రామ్ సింగ్, యూనిస్,కిన్నెర హరికృష్ణ, రమేష్ నాయక్, లోకసాని కృష్ణయ్య, సుభాష్ నాయక్, వంశీ, సాయి రాథోడ్, దుబ్బ చరణ్, కిషన్ నాయక్ తదితరులు పాల్గొన్నారు...



## బుక్ స్టాల్స్ నిర్వహిస్తున్న ప్రైవేటు పాఠశాలలపై చర్యలు తీసుకోవాలి

### బిఆర్ఎస్వి నియోజకవర్గ అధ్యక్షులు బొడ్డుపల్లి కృష్ణ

దేవరకొండ జూన్ 19 వార్త మిర్రర్ ::బుక్ స్టాల్స్ నిర్వహిస్తున్న ప్రైవేటు పాఠశాలలపై చర్యలు తీసుకోవాలి అని బిఆర్ఎస్వి నియోజకవర్గ అధ్యక్షులు బొడ్డుపల్లి కృష్ణ అధికారులను కోరారు.బుధవారం స్థానికంగా ఆయన మాట్లాడుతూ......ప్రభుత్వ నిబంధన విరుద్ధంగా ప్రవేటు పాఠశాలలో పాఠ్యపుస్తకాలు, యూనిఫాంలు, టై బెల్ట్ లు అమ్ముతూ పేద విద్యార్థులను దోచుకుంటున్నారని ఆయన ఆరోపించారు. జీవో నెంబర్ ఒకటి ప్రకారం అధిక ఫీజులు వసూలు చేస్తున్న ప్రైవేటు పాఠశాలలపై చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. ప్రవేట్ విద్యాసంస్థల్లో ఫీజు నియంత్రణ చట్టం అమలు చేయాలని ఆయన కోరారు.ప్రభుత్వ పాటించని ప్రైవేటు విద్యాసంస్థలపై చర్యలు తీసుకోవాలి ఆయన డిమాండ్ చేశారు.



## బాల, బాలికలు ఆల్బెండజోన్ మందు వేసుకొని ఆరోగ్యవంతంగా ఉండాలి

మిర్యాలగూడ, జూన్ 19:-( వార్త మిర్రర్) నులిపురుగుల మందు సేవించి ఆరోగ్యంగా ఉండాలని స్థానిక ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి బిఎల్ఆర్ కోరారు. బుధవారం ఈ నెల జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవం సందర్భంగా స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో బుధవారం రాష్ట్ర వైద్యారోగ్య శాఖ రూపొందించిన ప్రచార ఫ్లెక్సీలు ఆవిష్కరించిన అనంతరం ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రజారోగ్య రక్షణకు చేపట్టిన కార్యక్రమాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. స్థానిక డిప్యూటీ జిల్లా వైద్యారోగ్య శాఖాధికారి డాక్టర్ కేసా రవి మాట్లాడుతూఈ నెల 20న మధ్యాహ్న భోజనం తరువాత 1-19 సంవత్సరాల పిల్లల అందరికీ ఆల్బెండెజాల్ మాత్రలు నమిలి మింగించగలరు. చేతులు కడుగుకొనడానికి, త్రాగడానికి నీటి వసతి ఏర్పాటు చేయాలన్నారు. 1 నుండి 19 సంవత్సరాల వారు 3 టాబ్లెట్లు, 1 నుండి 2 సంవత్సరాల వారు అర టాబ్లెట్ నమిలి మింగాలని కోరారు. డివిజన్ లో 1,01, 815మందికి అల్బెండజల్ టాబ్లెట్లు అంగన్వాడీ నుండి కళాశాల స్థాయి విద్యార్ధిని విద్యార్థులకు ఇవ్వనున్నట్టు తెలిపారు.సంబంధిత ఉపాధ్యాయుల, ఆరోగ్య సిబ్బంది, అంగన్వాడి టీచర్ల పర్యవేక్షణలో నిర్వహించాలన్నారు. పట్టణంలోని ప్రకాష్ నగర్ తదితర ప్రాంతాల్లో ఆషా వర్కర్స్ ప్రజలకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఆలగడప, బంగారిగడ్డ, ప్రకాష్ నగర్ పిహెచ్సి వైద్యాధికారులు డాక్టర్లు ఎస్కే. మోయిద్, నిపుణ, సంజయ్, సిహెచ్ఓ ఏం. వెంకయ్య, హెచ్ఈఓ ప్రభాకర్, ఎంఈఓ ఏం. బాలాజీనాయక్, ఆషా వర్కర్స్ రాజేశ్వరి, జ్యోతి, సరస్వతి, రాణి, జరీనా పాల్గొన్నారు.



## మిర్యాలగూడ ప్రైవేట్ పాఠశాలల ఫీజుల వివరాలు బహిర్గతం చేయాలని ఆర్డీఓ కు ఫిర్యాదు

మిర్యాలగూడ, జూన్ 19:- (వార్త మిర్రర్) మిర్యాలగూడ పట్టణంలో ప్రైవేట్ పాఠశాల యాజమాన్యం ప్రతి సంవత్సరం తరగతుల వారిగా వసూలు చేసే ఫీజుల వివరాలను బహిర్గతం చేయాలని కోరుతూ బుధవారం మిర్యాలగూడ ఆర్డీఓ జి శ్రీనివాసరావుకు సామాజిక కార్యకర్తలు సరికొండ రుషికేశ్వర రాజు, చిలుముల కొండలు, ఉప్పతల్ల మహేష్ లు ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈ సందర్భంగా రుషికేశ్వర రాజు, కొండలు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యం ఫీజుల వివరాలు ఎంఈఓ ఇవ్వడం జరుగుతుందన్నారు. ఫీజులను నిర్ణయించే గవర్నింగ్ బాడీ వివరాలను సంబంధిత విద్యాశాఖ అధికారులకు తెలియపరుస్తారని పేర్కొన్నారు. ఫీజుల వివరాల విషయమై ఎన్నిసార్లు ఎంఈఓ అడిగినా సరైన సమాధానం ఇవ్వకుండా కాలాయాపన చేస్తున్నారని వారు ఆరోపించారు. ఫీజుల వివరాల సమాచారాన్ని ఇప్పించవలసినదిగా ఆర్డిఓకు ఇచ్చిన వినతి పత్రంలో పేర్కొన్నారు. వెంటనే స్పందించిన ఆర్డీవో జి శ్రీనివాసరావు ఎంఈఓ కు సమాచారం ఇవ్వవలసిందిగా వినతిపత్రంలో లిఖితపూర్వకంగా ఆదేశించినట్లు వారు తెలిపారు. మిర్యాలగూడ ఎంఈఓ వెంటనే స్పందించి ప్రైవేట్ పాఠశాలలకు సంబంధించినటువంటి ఫీజుల వివరాలు, గవర్నింగ్ బాడీ వివరాలు స్కూల్ ల వారిగా ఇవ్వాలని కోరారు, విద్యాహక్కు చట్టాన్ని ప్రైవేట్ పాఠశాలల్లో అమలు అయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు.



## ధరణి పెండింగ్ దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ కే.హనుమంత్

వార్త మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిధి జూన్ 19చౌటుప్పల్ రెవెన్యూ డివిజనల్ అధికారి కార్యాలయాన్ని బుధవారం రోజున యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ కే.హనుమంత్ సందర్శించి ధరణి పెండింగ్ దరఖాస్తులను సమీక్షిస్తూ ధరణి మోడ్యూల్ సంబంధించి ఫౌతి కేసులు, కోర్టు కేసు ఇంటిమేషన్లు, మ్యుటేషన్లు తదితర ధరణి దరఖాస్తులన్నింటినీ జాగ్రత్తగా పరిశీలించి దరఖాస్తుదారులకు న్యాయం జరిగేలా వెంటనే పరిష్కరించాలని అన్నారు. రెవిన్యూ డివిజనల్ అధికారి వి.శేఖర్ రెడ్డి, తహసిల్దార్ హరికృష్ణ, రెవిన్యూ సిబ్బంది తదితరులున్నారు.



## మహిళా మత్స్య పరిశ్రమిక సహకార సంఘం ఏకగ్రీవ ఎన్నిక.

వార్త మిర్రర్ మేడిపల్లి ప్రతినిధి జూన్ 19: జగిత్యాల జిల్లా మేడిపల్లి మండలం కేంద్రంలో మహిళా మత్స్య పరిశ్రమిక సహకార సంఘం ఏకగ్రీవంగాబుధవారం రోజున ఎన్నుకోవడం జరిగింది. ఇందులో అధ్యక్షురాలు జిల్లా రమ్య, ఉపాధ్యక్షురాలు దేశవేని రమ్య, కార్యదర్శి ఆర్మూర్ లత, డైరెక్టర్లు తోపారపు రేఖ, తోపారపు మనసు, ఐలేని లావణ్య, ఆర్మూరు లత, దువ్వాక రజిత, ఆర్మూరు సూరమ్మ లను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో సంఘ సభ్యులు పాల్గొన్నారు.

# చెరువుల నుంచి మట్టిని తీసి పంట పొలాల్లో వేసుకుంటే రైతులది తప్ప

### సేద్యం చేస్తున్న రైతులపై కొంతమంది బ్లాక్ మేయిలర్ల అరాచకాలు ఏందని రైతుల ప్రశ్న

### వివక్షత చూపించే బ్లాక్ మెయిలర్స్ పై కఠిన చర్యలు తీసుకొని రైతులను బతికించాలని ధర్మోజి గూడెం రైతుల ఆవేదన

### ధర్మోజి గూడెం గ్రామ రైతులు కొంతం బుచ్చిరెడ్డి, కొంతం నర సింహా రెడ్డి, సుర్కంటి లింగారెడ్డి





వార్త మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిధి జూన్ 19పంట భూముల్లో సేంద్రియ పదార్థం తక్కువగా ఉండటం, వర్షపునీటిని నిలుపుకునే సామర్థ్యం తగ్గుతుండటంతో రైతులకు సరైన దిగుబడులు రావడం లేదు. మారిన వాతావరణ పరిస్థితుల నేపథ్యంలో విపరీతంగా రసాయన ఎరువులు వినియోగించటం వలన భూసారం తగ్గిపోతుంది. అందుకే చౌటుప్పల్ పురపాలక పరిధిలోని లక్కారం ధర్మోజి గూడెం గ్రామ రైతులు లక్కారం చెరువు మట్టిని విరివిగా వాడుకోవాలసిన అవసరం ఉండడంతో తమ పొలాలలో చెరువు మట్టిని కొట్టుకుంటున్నామని దీనిని అదునుగా తీసుకొని కొంతమంది రైతులను చెరువు మట్టిని ఎలా కొట్టుకుంటున్నారు అని బ్లాక్మెయిల్ చేస్తున్నారని చౌటుప్పల్ మండలం ధర్మోజి గూడెం గ్రామానికి చెందినకొంతం బుచ్చిరెడ్డి, కొంతం నరసింహారెడ్డి, సుర్కంటి లింగారెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు.



బుధవారం వారు పత్రిక ప్రకటన ద్వారా తెలియజేస్తూ..ప్రస్తుతం చౌటుప్పల్ మండల వ్యాప్తంగా రెండు సంవత్సరాల నుండి వేసవికాలంలో లక్కారం చెరువుల్లో నీరు అడుగంటి పోవడంతో అట్టి చెరువులోని మట్టిని పంట భూముల్లో వేసుకుంటే రసాయన ఎరువులపై పెట్టే ఖర్చును వీలైనంతగా తగ్గించుకోవాలనే ఉద్దేశంతో సాగుకు అనుకూలంగా ఉంటుందని పరిసర ప్రాంతాల్లో ఉన్నటువంటి రైతులుప్రస్తుతం అడుగంటిపోయిన లక్కారం ఎండిన చెరువు 2 నుంచి 3 అడుగుల మేర పేరుకుపోయిన మట్టిని పంట భూముల్లో వేసుకొని వాడుకుంటే మంచిదనే ఉద్దేశంతో ట్రాక్టర్లతో తమ సొంత ఖర్చులతో మట్టిని తరలించు కుంటున్నా మని అన్నారు. వ్యవసాయాన్ని బతికించాలనే సదుద్దేశంతో పంటలు పండించు కోవాలని అనుకుంటున్న మా రైతులపై కొంతమంది బ్లాక్ మెయిల్ కు పాల్పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.దేశానికి అన్నం పెట్టే రైతులపై ఇంత వివక్ష చూపిస్తున్న బ్లాక్ మేయర్స్ పై అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని వాపోయారు.చెరువు మట్టితో కలిపి మా వ్యవసాయ భూమిలో అప్పటికే ఉన్న మట్టితో ఇది కలిసిపోయి పంట సాగుకు అనుకూలంగా మారుతుందనే ఉద్దేశంతో వ్యవసాయాన్ని నమ్ముకుని జీవనం కొనసాగిస్తున్న మాపై ఎందుకు ఇంత వివక్షత చూపిస్తున్నారని సమాజంలో మంచి చెడును విశ్లేషించే వారే మాపై కక్ష కడుతున్నారని ఆరోపించారు.గత ఏడాది వేసవికాలంలో చౌటుప్పల్ మండలంలోని చెరువులన్నీ అడుగంటి పోయాయని ఈ సంవత్సరం కూడా వర్షాలు లేక మొత్తం చెరువులన్నీ అడుగంటి పోవడంతో చౌటుప్పల్ మండల వ్యాప్తంగా రైతులు ఆందోళన చెందుతున్నారని తెలియజేశారు. ఒకప్పుడు నీరు ఎండిపోయినప్పుడు చెరువుల నుంచి మట్టిని తీసి పంట పొలాల్లో వేసుకునేవారని. ఇప్పుడు ఈ పద్ధతి పాటిస్తే తప్పు ఎలా అవుతుందని ప్రశ్నించారు. అసలు చెరువు మట్టి పంట పొలాల్లో వాడితే రెండు రకాల ప్రయోజనాలు కలుగుతాయని. వర్షాలు పడ్డప్పుడు ఈ నీటితో కలిసి పోషక విలువలు కలిగిన సారవంతమైన మట్టి మొత్తం వచ్చి చెరువులోకి చేరుతుందని. ఈ మట్టితో చెరువు నిండుతుందని. వేసవిలో నీళ్లు తక్కువగా ఉండటం వలన ఈ మట్టిని పూడిక తీయడం వలన మళ్లీ వచ్చే ఏడాది చెరవులో నీటి నిల్వ సామర్థ్యం పెరుగుతుందే తప్ప తగ్గదని ఎక్కువ నీళ్లు నిలిచే అవకాశం ఉంటుందని. తద్వారా నీటి లభ్యత పెరుగుతుండడం అనడంలో సందేహం లేదన్నారు. ఇక చెరువు నుంచి తీసిన మట్టిని పంట పొలాల్లో వేయడం ద్వారా ఆ పొలాలు సారవంతం అవ్వడమే కాకుండా. చెరువు మట్టిలో ఉండే ఆల్గే వల్ల నత్రజని ఎక్కువగా అందుతుంది. దిగుబడి పెరుగుతుందని తెలియజేశారు.చెరువు మట్టిని పొలాల్లో వేయడం ద్వారా పొలాన్ని ఆమ్లా, క్షార గుణాలతో తటస్థంగా మార్చుకోవచ్చని నేల గుల్లబారుతూ మురుగు నీటి పారుదల మెరుగవుతుందని సూక్ష్మ, స్థూల పోషకాల స్థాయిలు పెరగడమే కాక. ముఖ్యంగా నత్రజని స్థాయిలు పెరుగుతాయని తద్వారా మట్టితో పాటు సేంద్రియ ఎరువులను కూడా కలిపి పొలంలో వేసుకోవడం ద్వారా రసాయన ఎరువుల వాడకాన్ని చాలా వరకు తగ్గించవచ్చని సదుద్దేశంతో రైతులు గచ్చంతరం లేక చెరువు మట్టిని వినియోగించుకుంటున్నారని దీనిని ఆసరా తీసుకొని కొంతమంది మాపై కక్ష సాధింపు చర్యలకు చేపడుతుంటే రైతుల గోసలు ఎవరికి చెప్పుకోవాలో అర్థం కాలేని స్థితిలో పట్టణాలకు పైన వెళుతున్నారని వాపోయారు. రైతు లేనిదే రాజ్యం లేదని చెప్పే ఈ భారతదేశంలో రైతులు పంటలు పండించుకోవద్దని ఈ సందర్భంగా ప్రశ్నించారు. ఇప్పటికైనా అధికారులు మాపై దయవుంచి మాపై వివక్షత చూపించే బ్లాక్ మెయిలర్స్ పై కఠిన చర్యలు తీసుకొని రైతులను బతికించాలని ఈ సందర్భంగా కోరారు.

# మాకు కూటమి ప్రభుత్వం తక్షణమే న్యాయం చేయాలి వెల్ఫేర్ బాధితులు

విశాఖపట్నం వార్త మిర్రర్వెల్ఫేర్ సంస్థలో డబ్బులు కట్టిన తమను గత ఏడేళ్లుగా సంస్థ ప్రతినిధులు తిప్పుతున్నారే తప్ప, మాకు ఎటువంటి న్యాయం చేయలేదని బాధితులు ఆరోపిస్తున్నారు. బుధవారం నగరంలోని ఆశీలమెట్ట వద్ద మేఘాలయ ఎదురుగా ఉన్న వెల్ఫేర్ కార్యాలయం ఎదుట బాధితులంతా నిరసన వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా బాధితుడు బాలజీ మాట్లాడుతూ మేమంతా గుడివాడ ప్రాంతం నుంచి వచ్చామని, ప్రతి నెల రైలులో వచ్చి వెళ్లడం తప్ప మేము కట్టిన డబ్బులకు మాకు న్యాయం చేయాలని కోరతున్నా సంస్థ వారు పట్టించుకోవడం లేదని, పాలసీలు కట్టిన మాకు ఇప్పటి వరకూ 70లక్షలు వరకూ చెల్లించాలని, తీరా ఇప్పుడు మీరు కట్టిన అసలు సొమ్ము మాత్రమే చెల్లిస్తామని, వడ్డీ ఏమి ఇవ్వలేమని చెబుతున్నారన్నారు.. మేము డబ్బులు చెల్లించి ఎనిమిది సంవత్సరాలు అవుతుందని. మేము చెల్లించిన డబ్బులకు డబుల్ అమౌంట్ ఇవ్వాల్సి ఉన్నప్పటికీ నేటికి ఒక్క రూపాయి కూడా ఇవ్వలేదని ఆవేదన వ్యక్తంచేశారు.. తక్షణమే మాకు సంస్థ ఎండీ, డైరెక్టర్లు స్పందిచి చెల్లించిన డబ్బులకు అసలు, వడ్డీ కలిపి ఇవ్వాలని, మాకు తగు న్యాయం చేయాలని కోరుతున్నామన్నారు.గుడివాడ పోలీసు కంప్లైంట్ ఇచ్చిన ఇప్పటి వరకు తమకు న్యాయం జరగలేదన్నారు...పోలీసులు ఎందుకు కేసులు కట్టడం లేదని నిమ్మకు నీరెక్కినట్టు పోలీసులు వ్యవహరిస్తున్నారని తెలిపారు... అదే విధముగా విశాఖలోని 3వ పట్టణ పోలీసులు కేసు కూడా నమోదు చేయడం లేదని తిరిగి మా పై బెదిరింపు లు పాల్పడుతున్నారన్నారు.ఈ విషయంలో



ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ తక్షణమే స్పందించి బాధితులకు న్యాయం చేయాలని కోరారు... హోంమంత్రి వంగలపూడి అనిత స్పందించాలని డిమాండ్ చేశారు.. న్యాయం జరిగే వరకూ ఈ పోరాటం కోనసాగిస్తామన్నారు.కేసులు పెట్టిన భయపడే ప్రసక్తే లేదని న్యాయం జరిగే వరకు ఎన్ని రోజులు అయిన సంస్థ కార్యాలయం వద్ద నిరసన వ్యక్తం చేస్తామని హెచ్చరించారు

# రాహుల్ గాంధీ జన్మదినం సందర్భంగా రోగులకు పండ్ల పంపిణీ చేసిన కాంగ్రెస్ నాయకులు

మిర్యాలగూడ, జూన్ 19:-( వార్త మిర్రర్) మాజీ ఎఐసిసి అధ్యక్షుడు రాహుల్ గాంధీ జన్మదినం పురస్కరించుకొని పట్టణ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు నూకల వేణుగోపాల్ రెడ్డి ఆధ్వర్యంలో స్థానిక ప్రభుత్వ ఏరియా హాస్పిటల్ లో రోగులకు పండ్లు బ్రెడ్ ప్యాకెట్స్ పంపిణీ చేశారు.ఈ సందర్భంగా డిసిసి అధ్యక్షుడు శంకర్ నాయక్, పట్టణ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు నూకల వేణుగోపాల్ రెడ్డి మాట్లాడుతూ రాహుల్ గాంధీ జన్మదినం సందర్భంగా దేశవ్యాప్తంగా ఎవరు కూడా బర్డే కేక్స్ కట్ చేయవద్దని కార్యకర్తలు నాయకులు అందరూ కూడా పేదలకు అండగా ఉంటాం అనే భరోసాని ఇస్తూ వారికి సహాయ సహకారాలు అందించే దిశగా అడుగులు వేయాలని రాహుల్ గాంధీ పిలుపుమేరకు బుధవారం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో స్థానిక ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో ఉన్న రోగులు, వారి సహాయకులకు పాలు, పండ్లు, బ్రెడ్ ప్యాకెట్స్ పంపిణీ చేయడం జరిగిందని అదేవిధంగా పేద విద్యార్థులకు పెన్నులు పుస్తకాలు పంపిణీ చేశామని రాహుల్ గాంధీని అందరు ఆదర్శంగా తీసుకుంటారని వారు ప్రతిక్షణం పేద ప్రజల అభ్యున్నతి కోసం పాటుపడే నాయకుడని వారు అకుంఠిత దీక్షతో పాదయాత్రలు చేసి దేశంలో కాంగ్రెస్ పార్టీ ప్రతిష్ట నిలబెట్టారని ఇటీవల జరిగిన పార్లమెంట్ ఎన్నికల్లో నైతిక విజయం మాదేనని ప్రధాని మోడీ కుల మత రాజకీయాలను ప్రోత్సహిస్తూ రాముడి పేరు చెప్పి ఓట్లు అడుక్కున్నాడని? వారు 400 సీట్లకు పైగా వస్తాయని ఎన్ని ప్రగల్భాలు పలికినప్పటికీ వారి మాయమాటలు నమ్మకుండా ప్రజలు వారికి సరైన మెజార్టీ ఇవ్వలేదని విషయం మనందరికీ తెలిసిందేనని ఇప్పటికి వారు మోసపూరిత మాటలతోనే కల్లబొల్లి కబుర్లు చెప్పి ప్రధానమంత్రి కాగలిగారని? కానీ నైతిక గెలుపు మాత్రం కాంగ్రెస్ పార్టీ దేనని



అయినప్పటికీ చెక్కుచెదరని ధైర్యంతో ముందుకు వెళ్తామని ఎల్లప్పుడూ పేద ప్రజల కోసం అనునిత్యం పాటుపడతామని, రాహుల్ గాంధీ ఇచ్చే ప్రతి పిలుపును శిరసావహిస్తూ పార్టీలో క్రమశిక్షణ గల సైనికుల్లాగా పనిచేస్తామన్నారు.కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్లు ముదిరెడ్డి నర్సిరెడ్డి, గంధం రామకృష్ణ, జలంధర్ రెడ్డి యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు అజ్హర్, సికిందర్, శీను అబ్దుల్లా, విష్ణు, అనిల్, చక్రి, ఇరుగు మధు, అవుట శీను, పరమేశ్వరి పాల్గొన్నారు



## జులై 7 న మాదిగ ల ఆత్మగౌరవ కవాతు ను జయప్రదం చేయండి

వార్త మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిధి జూన్ 19 భారత రాజ్యాంగ బద్ధంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కల్పించినా రిజర్వేషన్లు ఎస్సీ లోని అన్ని ఉపాకులాలకు జనభా నిష్పత్తి ప్రకారంగా పంపిణీ జరగలని అస్తిత్వ ఆత్మగౌరవ పోరాటాలకు పురుడు బోసినా ఎమ్మార్పీఎస్ ఉద్యమం అవిర్భవించి జులై 7 నాటికి మందకృష్ణ మాదిగ నాయకత్వం లో 30 సంవత్సరాలుగా పోరాటం చేయడం జరుగుతుంది.ఈ సందర్భంగా వరంగల్ వేదికగా నిర్వహించబోయే మాదిగల ఆత్మగౌరవ కవాతు ను జయప్రదం చేయాలని ఎమ్మార్పీఎస్ యాదాద్రి భువనగిరి జిల్లా ప్రధాన కార్యదర్శి బోయ లింగస్వామి మాదిగ పిలిపించారు.ఎమ్మార్పీఎస్ ఉద్యమం అవిర్భవించినా నాటి నుండి కేవాలం మాదిగల కోసమే కాకుండా సమాజంలో అన్ని వర్గల సమస్యల మీద వృద్దులు,వికలాంగులు. పేన్షన్ల పేంపు కోసం. గుండె జబ్బులు చిన్నారుల ఉచిత వైధ్యం కోసం చేసిన పోరాటం ఫలితమే ఆరోగ్య శ్రీ కార్డు రూపాకల్పనకు దారి తీసిందని అన్నారు. అలాగే జులై 7 న జరిగే మాదిగల ఆత్మగౌరవ కవాతు లో మాదిగ జాతి మొత్తం పాల్గొనాలని పిలుపినిచ్చారు.



## పితృదేవోభవ తండ్రికి ఎంత కష్టం, బిడ్డ

విశాఖపట్నం వార్త మిర్రర్ పితృదేవోభవ తండ్రికి ఎంత కష్టం, బిడ్డ కోసం తపన.కేజీహెచ్ లో నెలలు నిండని బిడ్డ ఆరోగ్యం కోసం ఓ తండ్రి పడిన కష్టం సామాజిక మధ్యమాల్లో వైరల్ అయింది. తూర్పుగోదావరి జిల్లా కోటనందూరుకు చెందిన అల్లు శిరీష అనే గర్భిణిని కుటుంబ సభ్యులు మంగళవారం ఉదయం కేజీహెచ్ ప్రసూతివిభాగంలో చేర్పించారు. నెలలు నిండకుండానే ఓ బిడ్డకు జన్మనివ్వడంతో ఆ శిశువును పిల్లల వార్డుకు అనుబంధంగా ఉన్న ఎన్ఐసీయూలో ఉంచాలని వైద్యులు సూచించారు. దీంతో ఆ పసికందుకు ఆక్సిజన్ పెట్టి ఎన్ఐసీయూ బయలుదేరారు. నర్సు బిడ్డను పట్టుకొని ముందు నడవగా.. సమయానికి సిబ్బంది లేకపోవడంతో శిశువు తండ్రి అల్లు విష్ణుమూర్తి ఆక్సిజన్ సిలిండర్ను భుజాన వేసుకొనిఆమె వెంట వెళ్లారు. ఈ ఘటనను వీడియో తీసిన కొందరు సామాజిక మాధ్యమాల్లో పెట్టారు. దీనిపై ఆసుపత్రి పర్యవేక్షక వైద్యాధికారి డాక్టర్ శివానంద ఆరా తీశారు. వైద్యులు, సిబ్బందిని పిలిచి ఆగ్రహంవ్యక్తం చేశారు. ఇటువంటి ఘటనలు పునరావృతంకాకూడదని ఆదేశించారు. ఇక నుంచి బ్యాటరీ వాహనాన్ని అందుబాటులో తెస్తామన్నారు.

## లెక్సికోగ్రాఫర్ సనపల జీవన్ కుమార్ చే ఇంగ్లీషులో ప్రత్యేక శిక్షణ



విశాఖపట్నం వార్త మిర్రర్‌జాబ్ ఇంటర్వ్యూలలో విజయం సాధించుటకై ప్రముఖ నిఘంటుకర్త సనపల జీవన్ కుమార్ చే ( లెక్సికోగ్రాఫర్ ). రంగసాయి మీడియా ఆధ్వర్యంలో విశాఖపట్నం ద్వారకానగర్ లో గల పబ్లిక్ లైబ్రరీ నందు ఈనెల 30 వ తేదీ ఆదివారం ఉదయం 10 గంటల నుండి 1 గంట వరకూ స్పష్టమైన ఇంగ్లీష్ పై ( ఆక్యురేట్ ఇంగ్లీష్ ) శిక్షణా పరమైన అవగాహన తరగతి నిర్వహిస్తున్నామని ఆశక్తి గలవారు 8247829025 సెల్ నెంబర్ కి సంప్రదించి పూర్తి సమాచారాన్ని తెలుసుకోగలరని ఈ వర్క్ షాప్ నందు అభ్యర్థులకు అరుదైన ఇంగ్లీష్ గ్రామర్, వకెబులరీ విదేశీ పుస్తకాలను పిడిఎఫ్ రూపంలో అభ్యర్థుల మొబైల్స్ కి అందజేయబడునని అలాగే మరొక అవకాశం.. ప్రసిద్ధి చెందిన వి.యస్.డి. ఇంగ్లీష్ టు తెలుగు డిక్షనరీ స్పెషల్ డిస్కౌంట్ పై అభ్యర్థులకు అదే రోజు అందజేయడం జరుగుతుందని రంగసాయి మీడియా ప్రతినిధి బాదంగీర్ సాయి మీడియా కి తెలియజేశారు. ఈ అవకాశాన్ని విశాఖ జిల్లా మరియు నగరంలో ఉన్న ప్రతీ ఒక్కరూ వినియోగించుకుని వారియొక్క ఇంగ్లీష్ మాట్లాడే విధానాన్ని మరింత అభివృద్ధి చేసుకోవాలని సాయి పిలుపు నిచ్చారు. (ఫోటో ఉన్నది)



## శ్రీశైల భ్రమరాంబ సమేత మల్లికార్జున స్వామిని దర్శించుకున్న సగర సంఘం రాష్ట్ర నాయకులు నేర్లకంటి రవికుమార్ సగర



యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి తెలంగాణ రాష్ట్ర సగర సంఘం రాష్ట్ర మాజీ ప్రచార కార్యదర్శి నేర్లకంటి రవికుమార్ సగర్. తన పుట్టినరోజు సందర్భంగా, కుటుంబ సమేతంగా, తన ఇష్టదైవం శ్రీశైలం భ్రమ రాంబ సమేత మల్లికార్జున స్వామిని దర్శించుకున్నారు, శ్రీశైల సగర సత్రంలో వారి తల్లికి కీ,శే నేర్లకంటి జయమ్మ వారి తాత, నాయనమ్మ నేర్లకంటి వెంకయ్య కనకమ్మ పేర్ల మీద అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిపించారు, ఈ సందర్భంగా నేర్లకంటి రవికుమార్ మాట్లాడుతూ, నేను నా కుల సంఘం కోసం చేస్తున్న కృషి ,నా పట్టుదల, నా సగర సంఘం బలోపేతం కావాలని, ఆంధ్ర, తెలంగాణలో, ప్రజాప్రతినిధులుగా మన సగర సంఘం నాయకుల ప్రాతినిధ్యం వహించాలని, సగరులు ఆర్థికంగా రాజకీయంగా బలపడాలని, మనస్ఫూర్తిగా కోరుకున్నానని తెలిపారు .నేర్లకంటి రవికుమార్ సాగర్, ఈ కార్యక్రమంలో మాజీ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నేర్లకంటి పెద్ద జంగయ్య , నేర్లకంటి కవిత ,బలుగూరి సాయి, మనిషా, నేర్లకంటి సిరి సాగర్, విశ్వక్సేన్ సాగర్, తదితరులు పాల్గొన్నారు



## రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు నిర్వహించిన కార్యకర్తలు

కల్వకుర్తి, వార్త మిర్రర్: రంగారెడ్డి జిల్లా,తలకొండపల్లి మండల కేంద్రంలో బుధవారం కాంగ్రెస్ పార్టీ అగ్ర నేత, ఏఐసీసీ మాజీ అధ్యక్షుడు ఎం.పి రాహుల్ గాంధీ జన్మదినం సందర్భంగా తలకొండపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు డోకూరు ప్రభాకర్ రెడ్డి గారి అధ్యక్షతన కేక్ కటింగ్ చేసి, ఘనంగా జన్మదిన వేడుకలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కిసాన్ సెల్ నాయకుడు మోహన్ రెడ్డి, డి.సి.సి ఉపాధ్యక్షుడు భగవాన్ రెడ్డి, డి.సి.సి నాయకుడు అంజయ్య గుప్తా, అసెంబ్లీ కార్యదర్శి రవీందర్ యాదవ్, కల్వకుర్తి సోషల్ మీడియా ఇంచార్జ్ ఎండి అజీమ్, మైనార్టీ సెల్ అధ్యక్షుడు ఎం.డి ఆరిఫ్, ఎస్సి సెల్ అధ్యక్షుడు చెన్నకేశవులు,%చీూఖ×% మండల అధ్యక్షుడు రమేష్ నాయక్ ,మండల్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు డేవిడ్, డిగ్రీ కృష్ణ,హరి మోహన్ రెడ్డి, వివిధ గ్రామాల సర్పంచులు మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు యూత్ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయడం జరిగింది.



## క్యాంపు కార్యాలయంలో మండలానికి చెందిన కళ్యాణ లక్ష్మి చెక్కులు అందజేసిన ఎమ్మెల్యే బాలు నాయక్

చింతపల్లి. వార్తమిర్రర్ జూన్ 19బుధవారం దేవరకొండ ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో చింతపల్లి మండలానికి చెందిన అర్హులైన నిరుపేదలకు కళ్యాణ లక్ష్మి చెక్కులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా సంక్షేమ పాలనా కాంగ్రెస్ ప్రభుత్వం తోనే సాధ్యమవుతుందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా అర్హులైన నిరుపేదలు కళ్యాణ లక్ష్మి చెక్కులు అందుకోవడం జరిగింది. అందులో భాగంగా కుర్మేడ్ నుండి గోరేటి కామేశ్వరి, కూన యాదమ్మ, వీరితో పాటు మరో పదిమందికి చెక్కులను పంపిణీ చేశారు. అదేవిధంగా మైనార్టీ కబరస్తాన్ నిర్మాణం కోసం మైనార్టీ సంఘ నాయకులు ఎండి షఫీ బాబా, ఎండి ఇబ్రహీం, లాల్ మొహమ్మద్, ఖదీర్, లు ఎమ్మెల్యే దృష్టికి తీసుకువెళ్లారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కొండూరు భవాని పవన్ కుమార్, చింతపల్లి మండల పలు గ్రామాల మాజీ సర్పంచ్ ఎంపీటీసీ, పలు శాఖల అధికారులు కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు తదితరులు ఈ కార్యక్రమం లో పాల్గొన్నారు.

# దక్షిణాదికి ఏం చేశారని ప్రియాంక గాంధీని వయనాడు ప్రజలు గెలిపించాలి....... దక్షిణ భారత జేపీసీ చైర్మన్ ప్రొఫెసర్ డాక్టర్ గాలి వినోద్ కుమార్

సికింద్రాబాద్, వార్త మిర్రర్ జూన్ 19.... దక్షిణ భారతదేశానికి కాంగ్రెస్ పార్టీ రాహుల్ గాంధీ ఏం చేశారని ప్రియాంక గాంధీని వయనాడు ప్రజలు గెలిపించాలని దక్షిణ భారత జేపీసీ చైర్మన్ ప్రొఫెసర్ డాక్టర్ గాలి వినోద్ కుమార్ విమర్శించారు. బుధవారం తార్నాక లోని తన కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ దక్షిణాదికి హైదరాబాదును దేశ రెండవ రాజధానిగా చేయాలని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 1955లో ప్రతిపాదిస్తే 60 ఏళ్లు దేశాన్ని పరిపాలించిన కాంగ్రెస్ పార్టీ గత పదిహేనుగా పరిపాలిస్తున్న బిజెపి ఉత్తరాది పార్టీలు ఎందుకు పట్టించుకోలేదని ఆయన ప్రశ్నించారు.దక్షిణాదికి సుప్రీంకోర్టు బెంచ్ ఏర్పాటు దక్షిణాది రాష్ట్రాల అభివృద్ధి మండలి దక్షిణాది రాష్ట్రాల ప్రత్యేక పబ్లిక్ సర్వీస్ కమిషన్ దక్షిణాది భాషల అభివృద్ధి మండల ఏర్పాటు ఇండస్ట్రియల్ పార్క్ ఆంధ్రప్రదేశ్ కు ప్రత్యేక హోదా పోలవరానికి జాతీయ హోదా తెలంగాణకు బయ్యారం ఉక్కు ఫ్యాక్టరీ కాలేశ్వరానికి జాతీయ హోదా కాజీపేట కోచ్ ఫ్యాక్టరీ ఇలా ఆంధ్రప్రదేశ్ విభజన చట్టంలోని ఏ ఒక్క అంశాన్ని పరిష్కరించని బిజెపి కాంగ్రెస్ ను దక్షిణాదిలో ఓడించాలని ఆయన పిలుపునిచ్చారు. దక్షిణాదిలోని అతిపెద్ద రాష్ట్రం తమిళనాడు కర్ణాటక కావేరి జలవివాద పరిష్కారము కాలేదని ఆ రాష్ట్రాలతో పాటు కేరళ రాష్ట్రానికి అభివృద్ధికి ప్రత్యేక ప్యాకేజీ ఇవ్వలేదని ఇలా దక్షిణాదిలోని ఐదు రాష్ట్రాలు కేంద్ర రెండు కేంద్రపాలిత ప్రాంతాల పట్ల ఉత్తరాది పాలకులు చిన్న చూపు చూశారన్నారు. అందుకే ఉత్తరాదికి చెందిన రాహుల్ గాంధీ దక్షిణాదిని ఐదేళ్లు ఎంపీగా ఉండి ఏమి పట్టించుకోలేదని ఢిల్లీ కే పరిమితమయ్యే ప్రియాంక గాంధీ వయనాడును ఏం పట్టించుకుంటుందని ఈ ఉత్తరాది



పాలకులకు దక్షిణాది పట్ల చిన్నచూపు ఉంటున్న కారణంగానే దక్షిణాది నుండి ప్రధాన మంత్రులను కానీయకుండా చేసిన కుట్రలో భాగంగా దేశంలోనే అతిపెద్ద రాష్ట్రమైన ఉత్తర్ ప్రదేశ్ ను విభజించకుండా దక్షిణాదిలోని ఆంధ్రప్రదేశ్ ను మాత్రమే తెలంగాణ పేరుతో విభజించారని పదేళ్ల బిజెపి పాలనలో ఆంధ్రప్రదేశ్ ను ఏమీ అభివృద్ధి చేశారని చంద్రబాబు నాయుడు పవన్ కళ్యాణ్ బిజెపితో జతకట్టాడని ఆయన ప్రశ్నించారు.



## ప్రగతి రథచక్రాల త్రైమాసిక అవార్డుల ప్రధానం

వార్తమిర్రర్, ఇబ్రహీంపట్నం ప్రతినిధి జూన్ 19 ప్రతి మూడు నెలలకు ఒకసారి ఆనవాతిగా జరుపుకునే ఈప్రగతి చక్ర త్రైమాసిక అవార్డు పురస్కారాలను ఇబ్రహీంపట్నం డిపో డిఎం వెంకట్ నర్సప్ప ఆధ్వర్యంలో ఈసారి ఇబ్రహీంపట్నం డిపోలో బుధవారం జరపడం జరిగినది. ఈ ప్రగతి చక్రం త్రైమాసిక పురస్కారాలకు ముఖ్య అతిథిగా హైదరాబాద్ జోన్ ఈ. డి వెంకటేశ్వరరావు విచ్చేసారు. ఈ సందర్భంగా ఈడి మాట్లాడుతూ మన హైదరాబాదు రీజన్ అన్ని విభాగాలలో ముందంజలో ఉన్నదని దాని అంతటికి అందరి సమిష్టి కృషియే కారణమని ఉద్యోగులను కొనియాడారు. ఈ కార్యక్రమానికి హైదరాబాద్ రీజినల్ మేనేజర్ బి వరప్రసాద్ ,డిప్యూటీ రీజినల్ మేనేజర్ సుచరిత, డిప్యూటీ రీజినల్ మేనేజర్ మెకానిక్ జగన్, అన్ని డిపోల డిఎం లు, ఇబ్రహీంపట్నం డిపో అసిస్టెంట్ మేనేజర్ జి సరస్వతి, ఎంఎఫ్ సత్తయ్య, సూపర్వైజర్లు , ఉద్యోగులు పాల్గొన్నారు.



# ప్రజా అభివృద్ధే ప్రభుత్వ ధ్యేయం

## నియోజికవర్గంలో ప్రజా సమస్యల పై అధికారులు క్షేత్ర స్థాయిలో దృష్టి పెట్టాలి.

### ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి వెల్లడి

వార్తమిర్రర్,ఇబ్రహీంపట్నం ప్రతినిధి జూన్ 19ఇబ్రహీంపట్నం మండలం, యాచారం మండలాలలో బుధవారం పలు అభివృద్ధి పనులు ప్రారభించిన గౌరవ ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి.ఇబ్రహీంపట్నం మండలం పరిధిలోని చర్ల పటేల్ గూడ గ్రామ సమీపంలో ఏర్పాటు చేసిన ఆర్ ఎండ్ బి రోడ్ ను సంబంధిత అధికారులు స్థానిక ప్రజా ప్రతినిధులతో కలిసి బుధవారం ప్రారంభించడం జరిగింది. యాచారం మండలం పరిధిలోని మంతన్ గౌరెల్లి, కేసి తండా,మీసాల తండా,నల్లవెల్లి, చింతపట్ల గ్రామాలలో నిర్వహించిన తదితర అభివృద్ధి పనులకు సంబంధిత అధికారులు, స్థానిక ప్రజా ప్రతినిధుల తో కలిసి ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి ప్రారంభించడం జరిగింది.ఆయా గ్రామాలలో అన్ని ప్రభుత్వ విభాగాల అధికారులతో కలిసి గ్రామాలలో ఉన్న ప్రజా సమస్యలను తెలుసుకొని ప్రజల ముందే పరిష్కారం అయ్యేలా చొరవ తీసుకోవడం జరిగింది.ఈ కార్యక్రమాలలో ప్రభుత్వ అధికారులు, స్థానిక ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ కుటుంబసభ్యులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



## ఇబ్రహీంపట్నం లో క్యాంపు కార్యలయంలో ఘనంగా రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు

వార్తమిర్రర్, ఇబ్రహీంపట్నం ప్రతినిధి జూన్ 19 బుధవారం మధ్యాహ్నం ప్రజాభవన్ లో రాహుల్ గాంధీ 54వ జన్మదినం సందర్భంగా ప్రత్యేక కేక్ కట్ చేసి,కాంగ్రెస్ శ్రేణుల తరపున జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి. పెద్ద సంఖ్యలో పాల్గొన్న కాంగ్రెస్ కుటుంబసభ్యులు



## గేమ్ ఛేంజర్‌గా మారనున్న పర్యాటక రంగం.. 5 కోట్ల ఉద్యోగాలు, రూ.20 లక్షల కోట్ల ఆదాయం!

మనిషికి బోర్ కొడితే.. పొరుగూరిలో దేవాలయానికో.. సిటీలో సినిమాకో చాలామంది వెళతారు. రెండు మూడు రోజులు సెలవులు దొరికితే చాలు.. అలా ఓ టూరేసుకొస్తారు. కొంతమంది సెలవు పెట్టి మరీ.. ప్రకృతి అందాలు చూడడానికి దేశ పర్యటన చేస్తారు. మనిషి జీవితంలో టూరిజానికి ఉన్న ప్రాధాన్యత ఇది. కేవలం వీరివల్లే దేశంలో ఐదు కోట్ల మంది ఉద్యోగాలు పొందితే ఎలా ఉంటుంది? కేవలం ఇలాంటి వారి వల్లే 2027కి మన దేశ పర్యాటక మార్కెట్ విలువ 125 బిలియన్ డాలర్లు అవుతుందంటే మీరు నమ్మగలరా! రండి అలా పర్యాటక రంగం గురించి చదువుతూనే టూరిజంతో భారత్ గ్రాఫ్ ఎలా పెరగబోతోందో.. ఇది దేశ ఆర్థిక వ్యవస్థను మార్చే గేమ్ ఛేంజర్ ఎలా అవ్వబోతోందో తెలుసుకుందాం. మన దేశంలో ఒక్క రంగం అభివృద్ధి చెందితే.. 5 కోట్ల ఉద్యోగాలు. అబ్బా! చదవడానికి ఎంత బాగుందో కదా. అవును. కేవలం చదవడానికే కాదు.. చెప్పడానికి, వినడానికి, చూడడానికి ఈ నెంబర్ చాలా బాగుంటుంది. అన్ని కోట్ల ఉద్యోగాలను ఇచ్చే రంగం ఏమిటి అని అనుకోవచ్చు. అదే.. పర్యాటక రంగం. కేవలం టూరిజమ్ సెక్టార్ ని డెవలప్ చేస్తే ఇన్ని కోట్ల ఉద్యోగాలా అని చాలామంది అనుకోవచ్చు. కానీ దేశాలకు దేశాలు కేవలం ఈ రంగాన్ని నమ్ముకునే జీవనం గడిపేస్తున్నాయి. అలాంటిది మన దేశం పాలిట కచ్చితంగా ఇది గేమ్ ఛేంజర్ అని చెప్పవచ్చు.కేవలం పర్యాటకులపై ఆధారపడి ఆర్థికవ్యవస్థను నడిపించుకుంటున్న దేశాలెన్నో. పక్కనే ఉన్న బంగ్లాదేశ్ సంగతి చూద్దాం. ఆ దేశాన్ని పర్యటించే ప్రతి వంద మంది పర్యాటకుల వల్ల సగటున 944 ఉద్యోగాలు పుట్టుకొస్తున్నాయి. అంటే ఒక్క పర్యాటకుడి వల్ల దాదాపుగా 9 ఉద్యోగాలు వస్తున్నాయి. ఈ లెక్కన ఇండియాకు ఇంకెన్ని అవకాశాలున్నాయో ఊహించండి. ఇన్నాళ్లు భారతదేశం పెద్దగా ఫోకస్ చేయని ఒక అతిపెద్ద ఆర్థిక వనరు. పర్యాటక రంగాన్ని ఎందుకు ప్రోత్సహించాలో ఇండియా తెలుసుకుంటోంది. ఆ ప్రణాళికలను ఆచరణలో పెడుతోంది. అందుకే ఇది గేమ్ ఛేంజర్ అవుతుందని చెప్పవచ్చు.2023లో భారత్ హెల్త్ టూరిజం మార్కెట్ 6.79 బిలియన్ డాలర్లు02ఈమధ్య ప్రధాని మోదీ లక్షద్వీప్‌ను ఎందుకు సందర్శించారో, అందులోని లక్ష్యమేంటో అందరికీ తెలుసు. కేవలం మాల్దీవుల ఆర్థిక వ్యవస్థను దెబ్బకొట్టడానికి కాదు. పర్యాటకులు లక్షద్వీప్ లాంటి టూరిజమ్ ప్రాంతాలకు వెళ్తే ఇండియా ఇంకెంత అభివృద్ధి చెందుతుందో చెప్పడానికి. ఆల్రెడీ దేశ పర్యాటక రంగాన్ని బీజేపీ ప్రభుత్వం పరుగులు పెట్టిస్తోందనే చెప్పాలి.




## బడ్జెట్ ప్రవేశపెట్టే సమయంలో ఆర్థిక మంత్రి వాడే పదాలకు అర్థాలు తెలుసా?

%దీబనస్త్రవ్ +శ్రీశీంయిఖతీఎ%: పెరుగుతున్న ద్రవ్యోల్బణం సామాన్య ప్రజలను ఆందోళనకు గురిచేస్తున్న వేళ.. కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ జులై 22న పూర్తిస్థాయి వార్షిక బడ్జెట్ 2024-25ను ప్రవేశపెట్టనున్నారు. నిర్మలా సీతారామన్ సమర్పించనున్న ఆరో బడ్జెట్ ఇది. నరేంద్ర మోదీ సర్కారు వరుసగా మూడోసారి అధికారంలోకి వచ్చాక.. ప్రభుత్వం ప్రవేశపెడుతున్న తొలి పూర్తిస్థాయి బడ్జెట్ ఇది.దీబనస్త్రవ్: పెరుగుతున్న ద్రవ్యోల్బణం సామాన్య ప్రజలను ఆందోళనకు గురిచేస్తున్న వేళ.. కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ జులై 22న పూర్తిస్థాయి వార్షిక బడ్జెట్ 2024-25ను ప్రవేశపెట్టనున్నారు. నిర్మలా సీతారామన్ సమర్పించనున్న ఆరో బడ్జెట్ ఇది. నరేంద్ర మోదీ సర్కారు వరుసగా మూడోసారి అధికారంలోకి వచ్చాక.. ప్రభుత్వం ప్రవేశపెడుతున్న తొలి పూర్తిస్థాయి బడ్జెట్ ఇది. బడ్జెట్ ప్రసంగం సందర్భంగా ఆర్థిక మంత్రి ప్రసంగంలో ద్రవ్యోల్బణం, ద్రవ్యలోటు, మూలధన వ్యయం, రెవెన్యూ రాబడులు, మొండి బకాయిలు తదితర ఆర్థిక అంశాలకు సంబంధించిన ముఖ్యమైన పదాలు ప్రస్తావనకు వస్తాయి. ఆర్థిక మంత్రి బడ్జెట్ ప్రసంగంలోని అంశాలు మీకు అర్థంకావాలంటే ఈ కీలక పదాలు అర్థం చేసుకోవడం చాలా కీలకం. ఇక్కడ బడ్జెట్ సమయంలో ఎక్కువగా ప్రస్తావనకు వచ్చే కొన్ని పదాలకు అర్థాలు వివరించే ప్రయత్నం చేస్తున్నాం.వార్షిక ఆర్థిక నివేదిక (%ూఖీూ)రాబోయే ఆర్థిక సంవత్సరానికి ఆర్థిక మంత్రి సమర్పించే వార్షిక బడ్జెట్‌ను వార్షిక ఆర్థిక నివేదికఅని కూడా పిలుస్తారు. వచ్చే ఆర్థిక సంవత్సరపు రాబడి, ఖర్చుల అంచనాలతో దీన్ని పార్లమెంటులో సమర్పిస్తారు. రాజ్యాంగంలోని ఆర్టికల్ 112 ప్రకారం ప్రతి సంవత్సరం ఏప్రిల్ 1 నుంచి మార్చి 31 వరకు ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన వార్షిక ఆర్థిక నివేదిక ముందుగా పార్లమెంటు ఆమోదించాలి. ప్రతి సంవత్సరం ఫిబ్రవరి 1న దీన్ని పార్లమెంటుకు సమర్పిస్తారు. ఎన్నికల కారణంగా ఆ తేదీన మధ్యంతర బడ్జెట్‌ను ప్రవేశపెట్టిన ఆ తర్వాత కొత్త ప్రభుత్వం పూర్తిస్థాయి బడ్జెట్‌ను పార్లమెంటుకు సమర్పించాల్సి ఉంటుంది.

# నాకు అవసరం లేదు



గతేడాది విమానం చిత్రంతో అలరించిన అనసూయ.. ప్రస్తుతం అల్లు అర్జున్ పుష్ప–2 చిత్రంలో నటిస్తోంది. యాంకర్‌గా కెరీర్ మొదలు పెట్టిన అనసూయ టాలీవుడ్‌లో స్టార్ నటిగా గుర్తింపు తెచ్చుకుంది. రంగస్థలం, పుష్ప చిత్రాలు ఆమె కెరీర్‌ను మరో రేంజ్‌కు తీసుకెళ్లాయి. అయితే సోషల్ మీడియాలో ఎప్పుడు యాక్టివ్‌గా ఉండే ముద్దుగుమ్మ.. అప్పుడప్పుడు కాంట్రవర్సీ కామెంట్స్ కూడా చేస్తూ ఉంటుంది. తాజాగా ఓ నెటిజన్ చేసిన ట్వీట్‌కు అనసూయ తనదైన స్టైల్‌లో స్పందించింది. మీకు, నాకు ఎలాంటి రిలేషన్ లేదంటూనే కాస్త వ్యంగ్యంగానే ఇచ్చిపడేసింది. ఇంతకీ అసలేం జరిగింది? అనసూయ తన ట్వీట్‌లో రాస్తూ.. 'ఎందుకు కార్తీక్ అస్తమానం నన్ను లాగుతారు. ఎవరు ఏం మాఫియా చేస్తున్నారో నేను ఎప్పుడో చెప్పి చెప్పి వదిలేశాను. అనవసరంగా నేనే హైప్ ఇస్తున్నానని మా వాళ్లు అంటుంటే నిజమేనేమో అని వదిలేశాను. నేను కూడా తెలంగాణ బిడ్డనే. కానీ నాకు సింపతి అక్కర్లేదు. నాకు నా మీద నమ్మకం. నా దేవుడి మీద నమ్మకం. మా అమ్మ, నాన్నలు నాకిచ్చిన విలువలు, పెంపకం నన్ను నా దృష్టిలో ఎప్పుడు దిగజారనివ్వవు. ఇప్పుడు ఈ ట్వీట్‌ను కూడా తమ స్వార్థానికి వాడుకున్న నేను ఆశ్చర్యపోను. కానీ నాకు, వాళ్లకి ఎటువంటి సంబంధం అప్పుడు లేదు.. ఇప్పుడు లేదు.. అన్నట్లు నాకు తెలిసి మీరు, నేను చుట్టాలం అస్సలు కాదండి. సో నేను నీకు ఆంటీ కానేమో.. అయినా ఒకసారి మీ ఇంట్లో అడగండి. మీకు తెలియకుండా ఏమైనా రిలేషన్స్ ఉన్నాయేమో?.. ఎందుకంటే నాకు చుట్టాలైతేనే ఆ పలకరింపులు ఉంటాయని మా పెద్దలు నేర్పించారు. ఏదేమైనా మీరు అంతా మంచే జరగాలి అండి.' అంటూ పోస్ట్ చేసింది.

**అసలేం జరిగిందేంటే..:** తాజాగా ఓ నెటిజన్ విజయ్ దేవరకొండను ఉద్దేశించి ట్వీట్ చేశారు. ఆ ట్వీట్‌లో అనసూయను ఆంటీ అని ప్రస్తావించాడు. ఇది చూసిన అనసూయ తనదైన స్టైల్లో కౌంటర్ ఇచ్చేసింది. ప్రస్తుతం ఈ టాపిక్ సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది.

**అనసూయ, విజయ్ ఫ్యాన్స్‌కు కోల్డ్ వార్ :** కాగా.. గతంలో సోషల్ మీడియాలో విజయ్ దేవరకొండ ఫ్యాన్స్‌కి తనకు మధ్య జరిగిన ట్విటర్ వార్‌పై కూడా అనసూయ భరద్వాజ్ స్పందించింది. విజయ్ దేవరకొండ డబ్బులిచ్చి మరి నన్ను తిట్టించాడని తెలిసి చాలా బాధ పడ్డానని ఆమె పేర్కొంది. గతంలో విమానం సినిమా సక్సెస్ మీట్‌లో మాట్లాడుతూ.. నాకు పీఆర్ టీమ్ లేదు. ఏదైనా నేనే మాట్లాడుతా.. ట్వీట్స్ కూడా నేనే చేశా. కానీ ఇకపై ఈ వివాదానికి దూరంగా ఉండాలనుకుంటున్నా.. అని అనసూయ చెప్పుకొచ్చింది. కాగా.. గతంలోనే అనసూయ, విజయ్ ఫ్యాన్స్ మధ్య కోల్డ్ వార్ జరిగిన సంగతి తెలిసిందే.

# అక్కడ డిటెక్టివ్‌గా




సౌత్ ఇండియా స్టార్ హీరోయిన్ శృతిహాసన్ సినీ కెరీర్‌ను చూస్తే నటిగా, సంగీత దర్శకురాలిగా, గాయనీగా, గీత రచయితగా తనకంటూ ప్రత్యేకతను చాటుకుంటున్నారు. 14 ఏళ్ల వయసులోనే తన తండ్రి కమలహాసన్ కథానాయకుడిగా నటించిన హేరామ్ చిత్రంలో బాల నటిగా రంగప్రవేశం చేసిన శృతిహాసన్ ఆ తరువాత లక్ అనే హిందీ చిత్రం ద్వారా కథానాయకిగా పరిచయం అయ్యారు. ఆ తరువాత తెలుగులో ఎంట్రీ ఇచ్చిన ఈ బ్యూటీ తమిళంలో ఏళాం అరివు (7వ్ర సెన్స్) చిత్రంలో సూర్యకు జంటగా నటించి గుర్తింపు పొందారు. అలా తమిళం, తెలుగు, హిందీ భాషల్లో నటిస్తూ అగ్ర కథానాయకిగా రాణిస్తున్న శృతిహాసన్ ఇప్పుడు హాలీవుడ్ చిత్రంలో నటించే స్థాయికి ఎదిగారు. చైన్నై స్టోరీ అనే అంతర్జాతీయ చిత్రంలో నటిస్తున్నారు. నిజానికి ఈ చిత్రంలో నటించే లక్కీఛాన్స్‌ను నటి సమంత పొందారు. అయితే ఆమె మైయోసిటీస్ అనే అరుదైన వ్యాధికి గురి కావడంతో ఆ అవకాశాన్ని వదులుకున్నారు. దీంతో ఆ అదృష్టం శృతిహాసన్‌ను వరించింది. ఇది అరేంజ్‌మెంట్స్ ఆఫ్ లవ్ అనే హాస్య నవల ఆధారంగా తెరకెక్కుతోంది. ఇందులో శృతిహాసన్ అనూ అనే లేడీ డిటెక్టీవ్‌గా నటిస్తున్నారు. ఈమె ఇప్పుడు ఈ చిత్రం షూటింగ్‌లో పాల్గొంటున్నారు. హాలీవుడ్ చిత్రంలో నటించడం తన మనసుకు ఉత్సాహాన్నిస్తోందని ఆమె పేర్కొన్నారు.

# రామ్‌చరణ్‌కి తాతయ్య



బాలీవుడ్ బిగ్ బి అమితాబ్ బచ్చన్ తెలుగు సినిమాలకు వరుసగా గ్రీన్ సిగ్నల్ ఇస్తున్నారు. ప్రస్తుతం ప్రభాస్ హీరోగా నటిస్తున్న 'కల్కి 2898 ఏడీ' చిత్రంలో ఓ కీలక పాత్రలో నటిస్తున్న అమితాబ్ తాజాగా మరో తెలుగు మూవీలో నటించేందుకు సుముఖత వ్యక్తం చేశారని ఫిల్మ్‌నగర్ టాక్. అది కూడా హీరో రామ్‌చరణ్‌కి తాతయ్య పాత్ర అని భోగట్టా. రామ్‌చరణ్ హీరోగా బుచ్చిబాబు దర్శకత్వంలో 'ఆర్‌సీ 16' (వర్కింగ్ టైటిల్) చిత్రం తెరకెక్కనున్న సంగతి తెలిసిందే. ఈ మూవీలో జాన్వీ కపూర్ హీరోయిన్‌గా నటిస్తున్నారు. ఈ సినిమా రెగ్యులర్ షూటింగ్ అతి త్వరలోనే ప్రారంభం కానుంది. తాత–మనవడు కాన్సెప్ట్ నేపథ్యంలో రూపొందనున్న ఈ చిత్రంలో రామ్‌చరణ్ తాత పాత్ర కోసం అమితాబ్ బచ్చన్‌ని సంప్రదించారట మేకర్స్. 'ఆర్‌సీ 16' కథ, తన పాత్ర నచ్చడంతో ఈ క్యారెక్టర్ చేసేందుకు అమితాబ్ అంగీకరించారని తెలుస్తోంది. అయితే దీనిపై మేకర్స్ నుంచి అధికారిక ప్రకటన రావాల్సి ఉంది.

# హీరోయిన్ ఎంట్రీ..



'కార్తికేయ 2'తో పాన్ ఇండియా స్థాయిలో క్రేజ్ సంపాదించుకున్న నిఖిల్ హీరోగా నటిస్తున్న తాజా చిత్రం 'స్వయంభూ'. ఈ చిత్రం షూటింగ్‌లో జాయిన్ అయ్యారు హీరోయిన్ నభా నటేష్. భరత్ కృష్ణమాచారి దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రంలో సంయుక్త ఓ కథానాయికగా నటిస్తుండగా, నభా నటేష్ కీలకమైన, శక్తివంతమైన పాత్రను పోషిస్తున్నారు. 'ఠాగూర్' మధు సమర్పణలో భువన్, శ్రీకర్ ఈ పాన్ ఇండియా మూవీని నిర్మిస్తున్నారు. ఈ సినిమా చిత్రీకరణలో నభా నటేష్ గురువారం జాయిన్ అయిన విషయాన్ని ప్రకటించి, ఆమె పోస్టర్ రిలీజ్ చేశారు మేకర్స్. "స్వయంభూ' చిత్రంలో ఓ లెజెండరీ యోధుడిగా నిఖిల్ నటిస్తున్నారు. ఈ పాత్ర కోసం మార్షల్ ఆర్ట్స్, గుర్రపు స్వారీలో ట్రైనింగ్ తీసుకున్నారాయన. నభా నటేష్ పాత్ర కూడా చాలా బాగుంటుంది. ఈ క్యారెక్టర్‌కి తగ్గట్టుగా ఆమె మారిన విధానం అద్భుతం" అన్నారు మేకర్స్. ఈ చిత్రానికి సంగీతం: రవి బస్రూర్, సహ నిర్మాతలు: విజయ్ కామిశెట్టి, జీటీ ఆనంద్.